మస్నూన్ నమాజ్

హాఫిజ్ ముహమ్మద్ అబ్దుర్రౌఫ్ ఉమ్రీ

Al-Ather Islamic Centre
22-8-444, Near Masjid-E-Ek Khaja
Purani Haveli, Hyderabad- A.P.
Tel: 040-3[illegible]901219, www.alather.info

మస్నూన్ నమాజ్

సంకలనం:
హాఫిజ్ ముహమ్మద్ అబ్దుర్రౌఫ్ ఉమ్రీ

అనువాదం:
హాఫిజ్ బద్రుల్ ఇస్లాం

ప్రకాశకులు:
హదీస్ పబ్లికేషన్స్
హైదరాబాద్, (ఏ.పి.) ఇండియా.

Masnoon Namaz (Telugu)

Compiled by : Hafiz MD. Abdur Rawoof Umari

Translated by : Hafiz Badrul Islam

All Rights Reserved with Publishers

Second Edition : January 2007

Copies : 3000

Price : Rs. 15/-

Published by **HADITH PUBLICATIONS**

S. Abdul Wahid, H.No. 8-4-549/314, Netaji Nagar, Erragadda, Hyderabad-18 (A.P.) India. Phone: 23700081

Copies can be had from

MD. ABDUL MASTAN
H.No. 19-428/30, Z.P. Colony
Chilkalpudi, Machilipatnam
Krishna Dist.-521002
Phone: 250027

HUSSAMI BOOK DEPOT.
Machili Kaman, Hyderabad

DECCAN TRADERS
Moghalpura, Near Water Tank
Hyderabad

AL - ATHER ISLAMIC CENTER
Purani Haveli, Hyderabad

NIZAM MOHIUDDIN
H.No. 51-987A, Plot. No.17
SBI Colony, Near Water
Works, Kurnool - 518003
Phone: 251525

G.K. COMMUNICATIONS
GK Road,
Nandikotkur, Kurnool dit.
9347299997, 93468 17722

AZIZUR RAHMAN YUNUS
B1/79, Western Colony,
Srisailam Dam (East), Kurnool Dist.
Cell:9866024962, 9849490445

విషయ సూచిక

పేజీ

తొలి పలుకులు	05
మస్నూన్ నమాజ్	07
శుచీశుభ్రతలు	08
గుసుల్ గురించి...	09
లైంగిక అశుద్ధ స్థితిలో చేసే గుసుల్ విధానం	09
వుజూ విధానం	10
వుజూను భంగపరిచే విషయాలు	14
తయమ్ముమ్ గురించి...	15
తయమ్ముమ్ విధానం	16
మస్జిద్ ప్రవేశ సమయంలో చేసే దుఆలు	17
అజాన్ గురించి...	18
నమాజు గురించి...	23
విత్ర్ నమాజు	25
నమాజు వ్యవధులు (వేళలు)	25
నమాజ్ చేయకూడని వేళలు	26
మస్జిద్ నియమాలు- సామూహిక నమాజు	26
నమాజుకు సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలు	29
నమాజు నియమాలు	32
నమాజులోని విధులు (అర్కాన్)	32
నమాజ్‌లోని వాజిబ్ అంశాలు	33

	పేజీ
నమాజ్‌లోని సున్నతులు	33
నమాజ్ చేసే మస్నూన్ పద్ధతి	35
కొన్ని సూరాలు	38
రుకూ	48
సజ్దా గురించి	51
జల్సా	52
నమాజ్ అనంతరం జిక్రులు	61
ఆయతుల్ కుర్సీ	64
సజ్దా సహూ	66
తహజ్జుద్, ఖియాముల్లైల్ లేక తరావీహ్	67
విత్ర్ నమాజు గురించి...	69
ఖునూతె విత్ర్ గురించి....	70
ఖునూత్ దుఆ	71
ఖునూతె నాజిలా	74
ప్రయాణంలో ఖస్ర్ నమాజు	78
జుమా నమాజు గురించి	79
పండుగ నమాజుల గురించి...	81
సూర్యగ్రహణం, ఇస్రాక్, చాష్త్, అవ్వాబీన్ నమాజులు	83
జనాజా నమాజు గురించి...	84

తొలి పలుకులు

అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. వస్సలాతు వస్సలాము అలా రసూలిహిల్ కరీమ్. వ అలా ఆలీహీ వ సహ్‌బిహీ అజ్‌మయీన్. అమ్మాబాద్:

మిత్రులు జనాబ్ హాఫిజ్ ముహమ్మద్ అబ్దుర్రౌఫ్ ఉమ్రీగారి ఈ చిరుసంకలనాన్ని నేను దైవకృపతో ఆసాంతం చదివాను. ఆయన ఈ చిరు సంకలనంలో నమాజుకు సంబంధించిన వివిధ అంశాలన్ని ఏర్చి కూర్చారు. ఈ పుస్తకం చాలా బాగుంది. మిత్రులు అబ్దుర్రౌఫ్‌గారు విషయాలను చాలా సంక్షిప్తంగా సంకలనం చేసినప్పటికీ నమాజుకు సంబంధించిన విషయాలన్ని సవివరంగా ఇందులోకి వచ్చేశాయి.

ఈ పుస్తకం సామాన్య ప్రముఖులందరి కోసం వ్రాయబడింది. కాని ముఖ్యంగా సత్యమార్గ అన్వేషకులు, దైవప్రవక్త (స) పద్ధతి ప్రకారం నమాజు చేయదలిచేవారు, పెద్ద పెద్ద పుస్తకాలు చదవలేని కేవలం తెలుగు మాత్రమే తెలిసిన ప్రజల కోసం ఈ పుస్తకం సంకలనం చేయబడింది. అదేవిధంగా ఇందులో కొద్దిపాటి మార్పులు చేసి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు చదివించదలచినా కూడా దీని వల్ల చాలా లాభాలుంటాయి. ఎందుకంటే ఈ చిరు సంకలనంలో నమాజుకు సంబంధించిన ప్రతి విషయాన్ని ఆధారాలతో సహా పేర్కొనడం జరిగింది.

ఎవరైనా ఇంకా విషయపు లోతుల్లోకి వెళ్లదలిస్తే వారు, మౌలానా గారు ఈ పుస్తకాన్ని ఏ మూలగ్రంథాల ఆధారంగా నయితే సంకలనం చేశారో వాటిని సంప్రదించగలరు. ఉదాహరణకు (1) అల్లామా అల్‌బాని గారి సిఫతు సలాతిన్నబి, (2) ఇబ్నె బాజ్ (రహ్మతుల్లై)గారి నమాజు పుస్తకం, (3) నమాజె నబవీ, నమాజు విషయాలతో కూడిన ఇతర పుస్తకాలు.

పరమ ప్రభువైన అల్లాహ్ ఈ చిన్నపాటి హదీసు సేవను ఆమోదించి, ఉమ్మతె ముహమ్మదియ ముందుకు ఇలాంటి ప్రామాణికమైన విషయాలు తీసుకొస్తూ ఉండే సౌభాగ్యాన్ని మాకు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాం. ఈ పుస్తకాన్ని సంకలనం చేసి ప్రచురించడమే కాకుండా ఇతర పుస్తకాలు అనువాదం చేయించి ప్రచురిస్తున్న మౌలానా అబ్దుర్రౌఫ్‌గారికి అల్లాహ్ గొప్ప పుణ్యఫలాన్ని ప్రసాదించుగాక! ముఖ్యంగా ఈ పుస్తకాలు ప్రచురించడంలో మౌలానాగారికి ఆర్థికంగా తోడ్పాటు నందిస్తున్న వారికి కూడా అల్లాహ్ గొప్ప ప్రతిఫలాన్ని ప్రసాదించుగాక!

- అబుల్ హసన్ ప్రతాప్‌గఢీ
ఇమామ్ మరియు ఖతీబ్
జామియా మస్జిద్ అహ్లె హదీస్,
చిలకలగూడ, సికింద్రాబాద్
రమజాన్ మాసం 1,హిజ్రీ శకం 1426
6-10-2005

మస్నూన్ నమాజ్

హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఆచరణలన్నీ సంకల్పాలపైనే ఆధారపడి ఉంటాయి. ప్రతి ఒక్కడికి అతని ఉద్దేశ్యం ప్రకారమే ప్రతిఫలం లభిస్తుంది. కనుక ప్రపంచ ప్రయోజనాల కోసం ఒక చోటు నుంచి మరో చోటుకి ప్రస్థానం చేసే వ్యక్తికి ప్రపంచ ప్రయోజనాలే లభిస్తాయి. స్త్రీని వివాహమాడాలన్న ఉద్దేశ్యంతో ప్రస్థానం చేసే వ్యక్తికి స్త్రీయే లభిస్తుంది. మొత్తానికి ప్రస్థానకుడి ఉద్దేశ్యం ఎలా ఉంటుందో అలాగే అతనికి ప్రతిఫలం లభిస్తుంది. (బుఖారి)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ఇస్లాం ఐదు విషయాలపై ఆధారపడి ఉంది. 1) అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడనీ, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవప్రవక్త అని సాక్ష్యం పలకటం. 2) నమాజ్ స్థాపించటం. 3) జకాత్ ఇవ్వటం. 4) హజ్ చేయటం. 5) రమజాన్ నెలలో ఉపవాసాలు పాటించటం. (బుఖారి)

శుచీ శుభ్రతలు

నమాజ్ చేయటం కోసం శుచీశుభ్రతలు అవసరం. శుచీశుభ్రతలు లేకుండా చేసే నమాజు నెరవేరదు (ముస్లిం, తిర్మిజీ). ముస్లిం గ్రంథంలోని ఒక ఉల్లేఖనంలో దైవప్రవక్త (సల్లం) "శుచీశుభ్రతలు సగం విశ్వాసం" అని అన్నారని ఉంది. ఇస్లాం ధర్మ ఆరాధనలన్నీ కూడా శుచీశుభ్రతల మీదే ఆధారపడి ఉన్నాయి. హృదయ శుద్ధికి - దేహం మరియు దుస్తుల శుద్ధికి మధ్య అవినాభావ సంబంధముంది.

ఇస్లాం ధర్మంలో అత్యంత ప్రధానమైన విషయం నమాజు. దాన్ని నెరవేర్చటం కోసం శరీర శుద్ధి, వస్త్ర శుద్ధి, స్థలశుద్ధి అవసరం. దైవప్రవక్త (సల్లం) పై మూడింటినీ నమాజుకు ప్రాథమిక నియమాలుగా పేర్కొన్నారు. ప్రతి నమాజుకు ముందు వుజూ చేసుకోవాలని ఆజ్ఞాపించారు. ఒకవేళ వుజూ ఉంటే మళ్ళీ సరిక్రొత్తగా వుజూ చేసుకోమని ప్రోత్సహించారు. వుజూ లేకుండా నమాజు నెరవేరదని చెప్పారు (ముస్లిం). వుజూ చేసే ప్రతిసారి మిస్వాక్ చేస్తూ ఉండాలని బోధించటం జరిగింది. (మాలిక్, అహ్మద్, నసాయి)

నమాజు చేయటం కోసం మనిషి పరిశుభ్రంగా, వుజూతో ఉండటం అవసరం. కనుక ఇక్కడ వుజూ, గుసుల్‌కు సంబంధించి కొన్ని విషయాలు పేర్కొనబడుతున్నాయి.

రెండు వస్తువులతో పరిశుద్ధతను పొందవచ్చు. 1) నీటితో. 2) పరిశుభ్రమైన మట్టితో.

గుసుల్ గురించి...

గుసుల్ (తలంటు స్నానం) అనివార్యం అయ్యే సందర్భాలు

1) అవిశ్వాసం నుంచి విశ్వాసిగా మారినప్పుడు
2) సంభోగం తరువాత (తిర్మిజీ).
3) వీర్య స్ఖలనం తర్వాత (అబూదావూద్, తిర్మిజీ).
4) బహిష్టు కాలం గడిచిపోయిన తరువాత (బుఖారీ).
5) పురిటి రక్తస్రావం ఆగిన తరువాత (తిర్మిజీ).
6) ఇస్తిహాజా వ్యాధికిలోనై ఉన్న స్త్రీలు సాధారణ గడువు తర్వాత (అంటే సాధారణంగా తమకు ఎన్ని రోజులు బహిష్టు వస్తుందో అన్ని రోజుల తర్వాత).

లైంగిక అశుద్ధ స్థితిలో చేసే గుసుల్ విధానం

హజ్రత్ ఆయిషా (రజి.అన్‌హా) కథనం: దైవప్రవక్త (సల్లం) లైంగిక అశుద్ధ స్థితి నుంచి పరిశుద్ధత పొందటానికి చేసే తలంటు స్నానంలో ముందుగా తన ముంజేతుల్ని కడుక్కునేవారు. తర్వాత కుడి చేత్తో ఎడమ చేతిలోకి నీళ్ళు

తీసుకొని మర్మాంగాన్ని కడుక్కునేవారు. తర్వాత నమాజ్ కోసం ఏ విధంగా చేస్తారో ఆ విధంగా వుజూ చేసేవారు (కాని కాళ్ళు మాత్రం కడుక్కునేవారు కాదు). ఆ తర్వాత నీళ్ళతో చేతి వేళ్ళు తడుపుకొని వాటితో తలవెంట్రుకల మొదళ్ళలోనికి నీరు పోనిచ్చేవారు. తర్వాత మూడుసార్లు దోసిళ్ళతో తలమీద నీరు పోసుకునేవారు. తర్వాత శరీరమంతా నీళ్ళు పోసుకొని తడుపుకునే వారు (ముందు కుడివైపు, ఆ తర్వాత ఎడమవైపు). చివర్లో (స్నానం చేసే చోటు నుంచి ప్రక్కకు తప్పుకొని) కాళ్ళు కడుక్కునేవారు. (బుఖారీ-ముస్లిం)

లైంగిక అశుద్ధావస్థ నుంచి పరిశుభ్రతను పొందటానికి చేసే తలంటుస్నానంలో స్త్రీ తన జడను విప్పదీసుకోవాల్సిన అవసరం లేదు. కేవలం మూడు దోసిళ్ళ నీరు తలమీద పోసుకొని వెంట్రుకల మొదళ్ళ దాకా నీరు చేరుకునే విధంగా తల తోముకుంటే సరిపోతుంది. (బుఖారీ-ముస్లిం)

వుజూ విధానం

దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రవచించారు: పరిశుభ్రత సగం విశ్వాసం (ముస్లిం). వుజూ లేకుండా నమాజ్ నెరవేరదు. (ముస్లిం)

1) వుజూ ప్రారంభంలో బిస్మిల్లాహ్ పఠించటం అవసరం.

బిస్మిల్లాహ్ పఠించకుండా వుజూ చేస్తే ఆ వుజూ నెరవేరదు. (తిర్మిజీ, ఇబ్నెమాజా)

2) వుజూలో చేతుల్ని, ఇతర అవయవాలను కుడివైపు నుంచి కడగటం మొదలుపెట్టాలి.

3) ముందుగా రెండు చేతులూ మణికట్ల వరకు మూడుసార్లు కడుక్కోవాలి. (బుఖారీ)

4) చేతులు కడుక్కున్నప్పుడు వ్రేళ్ళ మధ్య ఖిలాల్ చేయాలి. (బుఖారీ)

5) తర్వాత ఒక అరచేతిలో నీళ్ళు తీసుకొని అందులో సగం నీటితో నోరు పుక్కిలించి, మిగతా సగం నీటిని ముక్కులోకి ఎక్కించి ఎడమ చేత్తో చీదాలి. ఈ విధంగా మూడుసార్లు చేయాలి.

నోరు పుక్కిలించటం కోసం, ముక్కు శుభ్రం చేయటం కోసం వేర్వేరుగా కూడా నీరు తీసుకోవచ్చు. (తిర్మిజీ)

6) తర్వాత మూడుసార్లు ముఖం కడుక్కోవాలి. (అబూదావూద్)

7) తర్వాత ఒక అరచేతిలో నీరు తీసుకొని గడ్డం క్రింది నుంచి పోనిచ్చి గడ్డం వెంట్రుకలను కడుగుతూ వాటి మధ్యన ఖిలాల్ చేయాలి. (అబూదావూద్, తిర్మిజీ)

8) తర్వాత కుడిచేయిని మోచేతి వరకు మూడుసార్లు కడగాలి.

అలాగే ఎడమ చేయిని కూడా మోచేతివరకు మూడుసార్లు కడగాలి (బుఖారీ, ముస్లిం). చేతివ్రేళ్ళ మధ్యన ఖిలాల్ చేయాలి (అబూదావూద్, తిర్మిజీ). ఉంగరం తొడుక్కొని ఉంటే దాన్ని అటూ ఇటూ కదపాలి.

9) తర్వాత తలకు మసా చేయాలి (అంటే తడిచేత్తో స్పృశించాలి). ఎలాగంటే- రెండు చేతులూ తడుపుకొని తల ముందు భాగం నుంచి స్పృశిస్తూ వెనుక వెంట్రుకల చివరిభాగం వరకు తీసుకెళ్ళాలి. తర్వాత అక్కణ్ణుంచి స్పృశిస్తూ మళ్ళీ మొదటికి రావాలి. (బుఖారీ)

10) తర్వాత చెవులకు మసా చేయాలి. అదెలాగంటే- తడిగావున్న చూపుడు వ్రేళ్ళను రెండు చెవుల్లోకి పోనిచ్చి బొటన వ్రేళ్ళతో చెవి వెనుక భాగాన్ని స్పృశించాలి (ఇబ్నెమాజా, నసాయి). (చెవుల మసా కోసం సరిక్రొత్తగా నీరు తీసుకోవాలి-బైహఖీ, మొదటి సంపుటం-65వ హదీసు).

11) తర్వాత కుడికాలు చీలమండవరకు మూడుసార్లు కడగాలి. ఆ తర్వాత ఎడమ కాలు కూడా చీలమండ వరకు మూడు సార్లు కడగాలి. (బుఖారీ)

12) కాళ్ళు కడుక్కున్నప్పుడు వ్రేళ్ళ మధ్య ఖిలాల్ చేసుకోవాలి. (తిర్మిజీ)

13) ఒకవేళ గాయాల మూలంగా వుజూ అవయవాల మీద కట్టుకట్టి ఉంటే కట్టు మీద మసహ్ చేసుకోవాలి. కట్టు చుట్టు ప్రక్కల భాగాన్ని కడుక్కోవాలి. (బైహఖీ)

14)వుజూ అవయవాలను మూడుకంటే ఎక్కువసార్లు కడగరాదు. (నసాయి, ఇబ్నెమాజా)

వుజూ ముగిసిన తర్వాత కలిమయె షహాదత్ పఠించాలి.

اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَاَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లాషరీక లహూ వఅష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహ్. (ముస్లిం, అహ్మద్, అబూదావూద్)

(అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని, ఆయన ఒక్కడేనని, ఆయనకు భాగస్వాములెవరూ లేరని నేను సాక్ష్యం పలుకుతున్నాను. అలాగే ముహమ్మద్ (సల్లం) ఆయన దాసుడు, ఆయన ప్రవక్త అని కూడా నేను సాక్ష్యం పలుకుతున్నాను.)

తర్వాత ఈ దుఆ కూడా చదువుకోవాలి:

اَللّٰهُمَّ اجْعَلْنِيْ مِنَ التَّوَّابِيْنَ وَاجْعَلْنِيْ مِنَ الْمُتَطَهِّرِيْنَ (ترمذی)

అల్లాహుమ్మజ్‌అలీనీ మినత్తవ్వాబీన వజ్‌అల్‌నీ మినల్ ముతతహ్హిరీన్. (తిర్మిజీ)

అల్లాహ్! నీవు నన్ను బాగా తౌబా చేసేవానిగా, పరిశుద్ధతను పాటించేవానిగా తీర్చిదిద్దు.

ఒకే వుజూతో అనేక నమాజులు చేసుకోవచ్చు. వుజూ తర్వాత, రెండు రకాతులు తహియ్యతుల్ వుజూ(అనబడే) నమాజ్ చేసే వ్యక్తి కొరకు స్వర్గం తప్పనిసరి అయిపోతుంది. (ముస్లిం)

వుజూను భంగపరిచే విషయాలు

1) సంభోగం (నిసా సూరా, 43వ సూక్తి)

2) జనాబత్ (తిర్మిజీ, అబూదావూద్)

3) మజీ వెలువడటం (బుఖారీ, ముస్లిం)

4) అపానవాయువు వెలువడటం (బుఖారీ)

5) గాఢనిద్రకు లోనవటం (ఈ స్థితిలో అవయవాలన్నీ ఢీలా పడిపోతాయి. దాని మూలంగా నిద్రపోతున్న వ్యక్తికి తెలియకుండానే అపానవాయువు వెలువడటానికి అవకాశాలుంటాయి.) (అబూదావూద్)

అయితే దేనికీ ఆనుకొని కూర్చోకుండా కునికిపాట్లు పడటం వల్ల వుజూ భంగమవదు.

6) మలమూత్ర విసర్జన వల్ల (బుఖారీ, ముస్లిం)

7) మత్తు లేక అపస్మారక స్థితికి లోనవటం (తిర్మిజీ, అబూదావూద్).

8) బట్ట అడ్డం లేకుండా మర్మాంగాన్ని నేరుగా ముట్టుకోవటం. (తిర్మిజీ, అహ్మద్-255)

9) ఇస్తిహాజా మూలంగా (బుఖారీ)

10) బహిష్టు మూలంగా (బుఖారీ)

11) పురిటి రక్తస్రావం మూలంగా (తిర్మిజీ)

12) వీర్య స్ఖలనం మూలంగా (తిర్మిజీ)

13) ఒంటె మాంసం తినటం మూలంగా (ముస్లిం, అహ్మద్).

మంట మీద వండిన వస్తువులు తినటం వల్లగాని, కావాలని వాంతి చేసుకోవటం వల్లగాని, గాయం నుంచి రక్తం కారటం వల్లగాని వుజూ భంగమవదు. (అబూదావూద్)

తయమ్ముమ్ గురించి...

వుజూ లేక గుస్ల్ చేయవలసిన అవసరం ఉండి నీళ్ళు దొరకని సమయాల్లో లేక నీటి ఉపయోగం వల్ల నష్టం కలుగుతుందన్న భయం ఉన్నప్పుడు, ఉదాహరణకు వ్యాధి మరింత పెరుగుతుందేమోనన్న బెడద ఉన్నప్పుడు తయమ్ముమ్ చేసుకోవచ్చు.

వుజూ లేక గుస్ల్ లేక రెండింటి కోసమూ ఒకే తయ మ్ముమ్ సరిపోతుంది. (బుఖారీ, ముస్లిం)

తయమ్ముమ్ విధానం

తయమ్ముమ్ చేసే ముందు మనసులో తయమ్ముమ్ చేయబోతున్నామని అనుకోవాలి. తర్వాత బిస్మిల్లాహ్ పఠించి రెండు చేతులూ పరిశుభ్రమైన మట్టి మీద కొట్టి చేతులకు అంటుకున్న మట్టిని ఊదాలి. ఆ చేతులతో ముందుగా ముఖాన్ని స్పృశించుకోవాలి. తర్వాత రెండు చేతుల్ని మణికట్ల వరకు స్పృశించుకోవాలి. అనగా ఎడమచేత్తో కుడి చేతిమీద, కుడిచేత్తో ఎడమచేతి మీద మసహ్ చేయాలి. (బుఖారీ, ముస్లిం)

1) ప్రయాణంలో నీరు దొరకనప్పుడు లేక వ్యాధి, బలహీన తల మూలంగా వీర్యస్ఖలనం జరిగి గుస్ల్ చేస్తే వ్యాధి తీవ్రమవుతుందేమోనన్న భయమున్నప్పుడు తయ మ్ముమ్ చేసి నమాజ్ చేసుకోవచ్చు. ఇలాంటి గత్యం తరం లేని సమయాల్లో తయమ్ముమ్- వుజూ, గుస్ల్- రెండింటికీ బదులు అవుతుంది.

2) దుస్తులు, రాళ్ళు, కర్రలు, లోహపు వస్తువులు తయ మ్ముమ్ చేసుకోవటానికి పనికిరావు.

3) ఏ విషయాల మూలంగానయితే వుజూ భంగమవు తుందో వాటి మూలంగా తయమ్ముమ్ కూడా భంగమవు తుంది.

4) ఇంకా నీరు దొరికినప్పుడు లేక కారణం తొలగిపోయి నప్పుడు కూడా వుజూ భంగమవుతుంది.

మస్జిద్‌లోకి ప్రవేశించేటప్పుడు చేసే దుఆ

మస్జిద్‌లోకి ప్రవేశించేటప్పుడు ముందుగా కుడికాలు లోపలపెట్టి ఈ దుఆ చేయాలి:

اَللّٰهُمَّ افْتَحْ لِيْ اَبْوَابَ رَحْمَتِكَ

అల్లాహుమ్మఫ్తహ్‌లీ అబ్‌వాబ రహ్మతిక (ముస్లిం)

ఓ అల్లాహ్! నా కొరకు నీ కారుణ్య ద్వారాలు తెరువు.

﴿بِسْمِ اللّٰهِ وَالسَّلَامُ عَلٰى رَسُوْلِ اللّٰهِ اَللّٰهُمَّ اغْفِرْ لِيْ ذُنُوْبِيْ وَافْتَحْ لِيْ اَبْوَابَ رَحْمَتِكَ﴾ (ابن ماجه 77)

"బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి అల్లాహుమ్మగ్‌ఫిర్లీ జునూబీ వఫ్‌తహ్‌లీ అబ్‌వాబ రహ్మతిక."

(అల్లాహ్ పేరుతో మస్జిద్‌లోకి ప్రవేశిస్తున్నాను. దైవప్రవక్త శాంతి కోసం ప్రార్థిస్తున్నాను. అల్లాహ్! నా పాపాలను క్షమించు. నీ కారుణ్య ద్వారాలను నా కోసం తెరువు.)

మస్జిదు నుండి బయటికి వెడలేటప్పుడు చేయవలసిన దుఆ:

మస్జిద్ నుంచి బయటికి వచ్చేటప్పుడు ముందుగా ఎడమకాలు బయటపెట్టి ఈ దుఆ పఠించాలి:

﴿اَللّٰهُمَّ اِنِّیْ اَسْئَلُکَ مِنْ فَضْلِکَ﴾(بخاری ومسلم)

అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక మిన్ ఫజ్లిక్

ఓ అల్లాహ్! నేను నిన్ను నీ అనుగ్రహం ప్రసాదించమని ప్రార్థిస్తున్నాను. (ముస్లిం)

﴿بِسْمِ اللّٰهِ وَالسَّلَامُ عَلٰی رَسُوْلِ اللّٰهِ اَللّٰهُمَّ اغْفِرْلِیْ ذُنُوْبِیْ وَافْتَحْ لِیْ اَبْوَابَ فَضْلِکَ﴾(ابن ماجه 771)

"బిస్మిల్లాహి వస్సలాము అలా రసూలిల్లాహి అల్లాహుమ్మగ్ఫిర్లీ జునూబీ వఫ్తహ్లీ అబ్వాబ ఫజ్లిక."

అల్లాహ్ పేరుతో (మస్జిద్ నుంచి) నిష్క్రమిస్తున్నాను. దైవప్రవక్త శాంతి కోసం ప్రార్థిస్తున్నాను. అల్లాహ్! నా కోసం నీ ఉపాధి ద్వారాలు తెరువు. (ఇబ్నె మాజా-772 సహీహ్)

అజాన్ గురించి...

అజాన్ ఓ ఇస్లామీయ చిహ్నం. ముస్లింల గుర్తింపు. అజాన్ ద్వారా దూరంలో ఉన్నవారికి నమాజ్ మొదలు కాబోతోందని వార్త ఇవ్వబడుతుంది. తద్వారా వారు సామూహికంగా నమాజ్ చేయటానికి మస్జిద్‌కు వస్తారు. అజాన్ చెప్పేటప్పుడు

చూపుడు వ్రేళ్ళను రెండు చెవుల రంధ్రాల్లో పెట్టుకోవాలి. (ఇబ్నెమాజా)

అజాన్ పలుకులు ఇవి:

اَللّٰهُ اَكْبَرُ اَللّٰهُ اَكْبَرُ	అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్
اَللّٰهُ اَكْبَرُ اَللّٰهُ اَكْبَرُ	అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్
اَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ	అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్
اَشْهَدُ اَنْ لَّا اِلٰهَ اِلَّا اللّٰهُ	అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్
اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ	అష్హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్
اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَّسُوْلُ اللّٰهِ	అష్హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్
حَیَّ عَلَی الصَّلٰوةِ	హయ్య అలస్సలాహ్
حَیَّ عَلَی الصَّلٰوةِ	హయ్య అలస్సలాహ్
حَیَّ عَلَی الْفَلَاحِ	హయ్య అలల్ ఫలాహ్
حَیَّ عَلَی الْفَلَاحِ	హయ్య అలల్ ఫలాహ్
اَللّٰهُ اَكْبَرُ اَللّٰهُ اَكْبَرُ	అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్
لَا اِلٰهَ اِلَّا اللّٰهُ	లా ఇలాహ ఇల్లల్లాహ్.

అనువాదం:

అల్లాహు అక్బర్: అల్లాహ్ అందరికంటే గొప్పవాడు.

అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్: అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేడని నేను సాక్ష్యం పలుకుతున్నాను.

అష్‌హదు అన్న ముహమ్మదర్రసూలుల్లాహ్: ముహమ్మద్ (సల్లం) దైవప్రవక్త అని నేను సాక్ష్యం పలుకు తున్నాను.

హయ్య అలస్సలాహ్: నమాజ్ కోసం రండి.

హయ్య అలల్ ఫలాహ్: సాఫల్యం వైపుకు రండి.

ఫజ్ర్ (ఉదయంపూట నమాజు) కొరకు ఇచ్చే అజాన్‌లో హయ్య అలల్ ఫలాహ్ తర్వాత "అస్సలాతు ఖైరుమ్ మినన్నౌమ్" అని రెండుసార్లు చెప్పాలి. (అబూదావూద్, ఇబ్నె ఖుజైమా, 386)

అస్సలాతు ఖైరుమ్ మినన్నౌమ్ అంటే నిద్ర కంటే నమాజు గొప్పదని భావం.

అజాన్ వినేవారు కూడా ముఅజ్జిన్ (అనగా అజాన్ ఇచ్చేవాని) పలుకుల్ని పునశ్చరిస్తూ ఉండాలి. అంటే వాటినే పలుకుతూ ఉండాలి. అయితే ముఅజ్జిన్ హయ్య అలస్సలాహ్ మరియు హయ్య అలల్ ఫలాహ్ అన్నప్పుడు మాత్రం వినేవారు "లాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్" (సత్కార్యాలు చేసే శక్తి, దుష్కార్యాలకు దూరంగా ఉండగలిగే సామర్థ్యం అల్లాహ్ ద్వారానే ప్రాప్తమవుతుంది) అని చెప్పాలి. (ముస్లిం)

అజాన్ అయిపోయిన తర్వాత ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు దరూద్ పఠించాలి.

దరూద్ షరీఫ్

﴿اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ ،اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌمَجِيْدٌ﴾
(بخاری ومسلم)

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.
అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్‌త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్ (బుఖారీ, ముస్లిం)

ఓ అల్లాహ్! ఇబ్రాహీం (అలైహి)పై, ఆయన ఆప్తులపై, సంబంధీకులపై నీవు ఎలా కారుణ్యం కురిపించావో అలాగే ముహమ్మద్ (సల్లం)పై, ఆయన ఆప్తులపై, ఆయన సంబంధీకులపై కూడా కారుణ్యం కురిపించు. నిశ్చయంగా నీవు స్తుతింప దగినవాడవు. గొప్ప మహత్తుగలవాడవు. అల్లాహ్! ఇబ్రాహీం (అలైహి)కు, ఆయన ఆప్తులకు, సంబంధీకులకు ఏ విధంగా

శుభాలు ప్రసాదించావో అలాగే ముహమ్మద్ (సల్లం)కు, ఆయన ఆప్తులకు, ఆయన సంబంధీకులకు కూడా శుభాలు ప్రసాదించు. నిశ్చయంగా నీవు స్తుతింపదగినవాడవు, గొప్ప మహత్తు గలవాడవు. (బుఖారీ)

దైవప్రవక్త (సల్లం) కొరకు ఒకసారి దరూద్ పఠించిన వ్యక్తి మీద అల్లాహ్ పదిసార్లు కారుణ్యం కురిపిస్తాడు. (ముస్లిం)

అజాన్ ఇఖామత్‌ల మధ్య చేయబడే దుఆ త్రోసిపుచ్చబడదు. (అబూదావూద్, తిర్మిజీ, 489)

దరూద్ తర్వాత ఈ దుఆ పఠించాలి:

﴿اَللّٰهُمَّ رَبَّ هٰذِهِ الدَّعْوَةِ التَّامَّةِ وَالصَّلَاةِ الْقَائِمَةِ اٰتِ مُحَمَّدَ الْوَسِيْلَةَ وَالْفَضِيْلَةَ وَابْعَثْهُ مَقَامًا مَحْمُوْدًا الَّذِىْ وَعَدْتَّهٗ﴾(بخارى)

"అల్లాహుమ్మ రబ్బహాజిహిద్దావతిత్తామ్మహ్ వస్సలాతిల్ ఖాయిమహ్ ఆతి ముహమ్మదనిల్ వసీలత వల్ ఫజీలత వబ్‌అస్‌హు మఖామం మహ్‌మూద నిల్లజీ వ అత్తహూ"

ఓ అల్లాహ్! ఈ సంపూర్ణ పిలుపుకు, ప్రారంభం కాబోయే నమాజ్‌కు అధిపతీ!! ముహమ్మద్ (సల్లం)కు 'వసీలా'ను (ఘనతను) ప్రసాదించు. నీవు ఆయనకు వాగ్దానం చేసిన 'మఖామె మహ్‌మూద్'పై ఆయన్ని అధిష్టింపజెయ్యి.

(బుఖారీ)

ఇఖామత్ పలుకులు ఇవి:

﴿اَللّٰهُ اَكْبَرُ اَللّٰهُ اَكْبَرُ، اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ ، اَشْهَدُ اَنَّ مُحَمَّدًا رَسُوْلُ اللّٰهِ حَيَّ عَلَى الصَّلَاةِ ، حَيَّ عَلَى الْفَلَاحِ، قَدْ قَامَتِ الصَّلَاةِ قَدْ قَامَتِ الصَّلَاةِ ، اَللّٰهُ اَكْبَرُ اَللّٰهُ اَكْبَرُ، لَا اِلٰهَ اِلَّا اللّٰهُ﴾(احمد ،ترمذى)

అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్
అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్
అష్‌హదు అన్న ముహమ్మదర్‌రసూలుల్లాహ్
హయ్య అలస్సలాహ్
హయ్య అలల్ ఫలాహ్
ఖద్‌ఖామ తిస్సలాహ్, ఖద్ ఖామ తిస్సలాహ్
అల్లాహు అక్బర్ అల్లాహు అక్బర్
లా ఇలాహ ఇల్లల్లాహ్

(బుఖారీ, ముస్లిం)

ఖద్‌ఖామతిస్సలాహ్ అంటే నమాజు మొదలయిందని భావం.

నమాజు గురించి...

రేయింబవళ్ళలో ఐదుపూటల నమాజులు చేయటం విధి. మొత్తం పన్నెండు రకాతుల సున్నతులు చేయటం దైవప్రవక్త (సల్లం) విధానం.

1) ఫజ్ర్ 2) జుహ్ర్ 3) అస్ర్ 4) మగ్‌రిబ్ 5) ఇషా

పై నమాజుల్లో ఫర్జ్, సున్నతుల సంఖ్య ఈ విధంగా ఉంటుంది:

1) ఫజ్ర్‌లో 2 రకాతుల సున్నత్, 2 రకాతుల ఫర్జ్ మొత్తం=4

2) జుహ్రాలో 4 రకాతుల సున్నత్, 4 రకాతుల ఫర్జ్, 2 రకాతుల సున్నత్, మొత్తం = 10

3) అస్రులో 4 రకాతుల ఫర్జ్, మొత్తం = 4

4) మగ్రిబ్‌లో 3 రకాతుల ఫర్జ్, 2 రకాతుల సున్నత్, మొత్తం = 5

5) ఇషాలో 4 రకాతుల ఫర్జ్, 2 రకాతుల సున్నత్, 1 లేక 3 రకాతుల విత్ర్, మొత్తం =9

ఇషాలో సున్నతులు, నఫిల్ నమాజుల తర్వాత చివర్లో విత్ర్ నమాజు చేయబడుతుంది.

గమనిక: ఒక్క ఇషా తప్ప మిగతా నమాజులన్నింటినీ అత్యంత త్వరగా, తొలివేళలో చేయటం ఉత్తమం. ఇషా నమాజును మాత్రం ఆలస్యంగా చేయటం ఉత్తమం. (ముస్లిం)

దైవప్రవక్త (సల్లం) నమాజులన్నింటిని తొలివేళల్లోనే చేసేవారు. (బుఖారి, ముస్లిం)

మొత్తం ఫర్జ్ నమాజుల రకాతుల సంఖ్య 17. మొత్తం సున్నతులు 12 రకాతులు. విత్ర్ నమాజు 1 లేక 3 లేక 5 రకాతులయినా చేయవచ్చు.

ఫజ్ర్ నమాజు ఉషోదయం వేళ చేయబడుతుంది.

జుహ్ర్ అస్ర్ నమాజులు పగటి పూట చేయబడతాయి.

మగ్‌రిబ్, ఇషా నమాజులు రాత్రిపూట చేయబడే నమాజులు.

విత్ర్ నమాజు

అసలు విత్ర్ నమాజు రాత్రిపూట చేయబడే నమాజు లన్నింటిలో కెల్లా చివరిది. అది తహజ్జుద్ తర్వాత చేయబడు తుంది. రాత్రిపూట మేల్కొనలేని వాళ్ళు విత్ర్ నమాజును ఇషా తర్వాతనే చేసుకోవాలి. విత్ర్ నమాజు సున్నతె ముఅక్కదా. కనుక దీనిని తప్పకుండా చేయాలి.

నమాజు వ్యవధులు (వేళలు)

1) **ఫజ్ర్ నమాజు వేళ:** ఉషోదయం నుంచి సూర్యాస్తమయం కాకముందు వరకు ఉంటుంది.

2) **జుహ్ర్ నమాజు వేళ:** సూర్యుడు నెత్తినుంచి వాలినప్పటి నుంచి ప్రతి వస్తువు నీడ ఆ వస్తువుకు సమానంగా అయ్యేంతవరకు ఉంటుంది.

3) **అస్ర్ నమాజు వేళ:** వస్తువు నీడ ఆ వస్తువుకు సమానంగా అయినప్పటి నుంచి రెండింతలు అయ్యే వరకు గల సమయం అస్ర్ నమాజు యొక్క తొలివేళగా భావించ బడుతుంది.

4) **మగ్‌రిబ్ నమాజు వేళ:** సూర్యాస్తమయం తర్వాత నుంచి సంధ్యారుణిమ మాయమయ్యే దాకా ఉంటుంది.

5) **ఇషా నమాజు వేళ:** సంధ్యారుణిమ మాయమయిన తర్వాత నుంచి మూడోవంతు లేక అర్ధరాత్రి దాకా ఇషా నమాజు వేళ ఉంటుంది. (బుఖారీ)

నమాజ్ చేయకూడని వేళలు

1) సూర్యోదయం వేళ.
2) మిట్టమధ్యాహ్నం సూర్యుడు నడినెత్తిమీద ఉన్నప్పుడు.
3) సూర్యాస్తమయం వేళ. (బుఖారీ, ముస్లిం, అబూదావూద్, నసాయి, అహ్మద్, తిర్మిజీ, ఇబ్నెమాజా)

మస్జిద్ నియమాలు- సామూహిక నమాజు ప్రాముఖ్యత

1) మస్జిద్‌లోకి ప్రవేశించిన తర్వాత కూర్చొనే ముందు రెండు రకాతుల తహియ్యతుల్ మస్జిద్ నమాజు చేసుకోవాలి. (బుఖారీ, ముస్లిం)
(జుమా రోజు అయితే ఇమామ్ లేక ఖతీబు ఖుత్బా ఇస్తున్నప్పుడైనా ఈ నమాజు చేయాలి.)

◆ మరికొన్ని సహీహ్ హదీసుల ద్వారా అస్ర్ నమాజు యొక్క చివరి వేళ సూర్యాస్తమయం దాకా ఉంటుందని తెలుస్తోంది.

2) ఒంటరిగా చేసే నమాజు కంటే మస్జిదులో సామూహికంగా చేసే నమాజుకు 27 రెట్లు ఎక్కువ పుణ్యం లభిస్తుంది. (ముస్లిం)

3) ప్రతిరోజూ ఐదుపూటల నమాజులను క్రమం తప్పకుండా, నియమబద్ధంగా ఆచరించే వ్యక్తి వల్ల జరిగిన చిన్న చిన్న పాపాలన్నీ క్షమించబడతాయి (బుఖారి, ముస్లిం). ప్రళయ దినాన అతను సత్యవంతుల, అమరవీరులతోపాటు ఉంటాడు. (ఇబ్నె హిబ్బాన్)

4) షరీఅత్ మన్నించే కారణమేదీ లేకుండా సామూహిక నమాజును వదలిపెట్టటం ధర్మ సమ్మతం కాదు. (బుఖారీ)

5) సున్నతులు మరియు నఫిల్ నమాజులు ఇండ్లల్లో చేసుకోవటం ఉత్తమం. (ముస్లిం)

6) ఫర్జ్ నమాజు కొరకు ఇఖామత్ చెప్పబడిన తర్వాత సామూహికంగా ఫర్జ్ నమాజు చేయటం తప్ప మరే ఇతర (సున్నతు లేక నఫిల్) నమాజూ చేయరాదు. (ముస్లిం)

సాధారణంగా కొన్ని మస్జిదుల్లో ఉదయపు (ఫజ్ర్) నమాజ్ వేళ ఒకవైపు సామూహికంగా ఫర్జ్ నమాజు జరుగుతూ ఉంటే మరోవైపు జనం సున్నతు నమాజులు చేస్తూ

ఉంటారు. వారి ఈ ఆచరణ హదీసుకు విరుద్ధం. ఇలా చేయటం వల్ల పుణ్యం వృధా అయిపోయే ప్రమాద ముంది.

7) సామూహిక నమాజు మొదలైన తర్వాత వచ్చేవారు ఇమామ్ ఏ స్థితిలో ఉంటే ఆ స్థితిలోనే జమాఅత్‌లో కలిసిపోవాలి. జమాఅత్‌తో పాటు ఒక రకాతు చేసే అవకాశం దొరికినా సామూహిక నమాజు పుణ్యం లభించినట్లే. (అబూదావూద్)

8) జమాఅత్ రుకూలో ఉన్నప్పుడు జమాత్ వెంట రుకూలోకి వెళ్ళిపోతే ఆ రకాతు పూర్తిగా లభించినట్లు కాదు. ఎందుకంటే ప్రతి రకాతులోనూ ఫాతిహా సూరా పఠించటం అనివార్యం. ఫాతిహా సూరా చదవకపోతే నమాజ్ నెరవేరదు. అందుకని ఆ రకాతును చివర్లో పూర్తి చేసుకోవాలి. (బుఖారీ)

9) నమాజులో ఇమామును పూర్తిగా అనుసరించటం తప్పనిసరి. కనుక రుకూ సజ్దాల్లోకి వెళ్లేటప్పుడుగాని, రుకూ సజ్దాల నుంచి తల పైకెత్తేటప్పుడుగాని ఇమామ్ కంటే ముందు ఏ పనీ చేయకూడదు. (బుఖారీ)

10) నమాజులో పంక్తుల్ని తిన్నగా ఉంచుకోవాలి. షైతాన్ దూరటానికి చోటు లేకుండా భుజానికి భుజం, కాలుకి కాలు తగిలించి నించోవాలి. (బుఖారి)

11) ఇద్దరు వ్యక్తులతో కూడా సామూహిక నమాజు చేయ వచ్చు. అలాంటప్పుడు ముక్తదీ కుడివైపు, ఇమాము ఎడమ వైపున కలిసి నించొని నమాజ్ చేయాలి.
(బుఖారి, ముస్లిం, జాబిర్ ఉల్లేఖనం)

12) ఇంట్లో అనేకమంది స్త్రీలు ఉంటే వారందరూ కలిసి సామూహికంగా నమాజు చేసుకోవచ్చు. అయితే నమాజుకు సారథ్యం వహించే స్త్రీ (అందరికంటే ముందు నించోకుండా) తొలి పంక్తిలోనే ఇతర స్త్రీలకు సమానంగా నించోవాలి. (అబూదావూద్, దారె ఖుత్ని)

13) స్త్రీలు షరీఅత్ ఆదేశాలను పాటిస్తూ మస్జిద్‌కు వెళ్ళి నమాజ్ చేయదలిస్తే వారిని ఆపరాదు. అయితే వారు ఇంట్లో నమాజ్ చేసుకోవటం ఉత్తమం.
(అబూదావూద్, అల్‌బాని-530)

14) పిల్లలు పెద్దల వెనుక నించోవాలి. (బుఖారి)

నమాజుకు సంబంధించిన కొన్ని ముఖ్య విషయాల గురించి...

1) నమాజ్ చేసే వ్యక్తి యొక్క దేహం, దుస్తులు, నమాజ్ చేసే చోటు - అన్నీ పరిశుభ్రంగా ఉండటం అవసరం.
(బుఖారి, ముస్లిం)

2) వాహనంపైగాని లేక ఓడపైగాని ఉన్నప్పుడు లేక శత్రువులతో యుద్ధం చేస్తున్నప్పుడు ఖిబ్లావైపు తిరిగి నమాజ్ చేయటం సాధ్యం కానప్పుడు ఏ వైపు తిరిగి చేసినా నమాజ్ నెరవేరుతుంది. (తిర్మిజీ)

3) నించొని నమాజ్ చేసే శక్తి లేకపోతే కూర్చొని, అదీ వీలు కాకపోతే పడుకొని సైగలతోనయినా నమాజ్ చేసుకోవచ్చు. (బుఖారి)

4) నమాజులో దృష్టిని సజ్దాచేసే చోట కేంద్రీకరించాలి. అటూ ఇటూ దిక్కులు చూడరాదు. (బైహఖీ)

5) అన్నం వడ్డించబడి ఉన్నప్పుడు లేక మలమూత్ర విసర్జన చేయవలసి ఉన్నప్పుడు ఆ అవసరాలు పూర్తి చేసుకున్నాకే నమాజ్ చేయాలి. (బుఖారి,ముస్లిం)

6) నమాజులో దుస్తులను, వెంట్రుకలను సర్దుకుంటూ ఉండరాదు. (బుఖారి)

7) నమాజులో ఆకాశంకేసి చూడరాదు. (ముస్లిం)

8) స్త్రీ మొహం, చేతులు మినహా తల నుంచి పాదాలదాకా శరీరం మొత్తం కప్పి ఉంచాలి. (అబూదావూద్)

9) స్త్రీ పురుషుల నమాజుల్లో ఎలాంటి భేదం లేదు. దైవప్రవక్త (సల్లం) "సల్లూ కమా రఐతుమూనీ ఉసల్లీ" (మీరు నన్ను ఏ విధంగా నమాజ్ చేస్తుండగా చూశారో ఆ విధంగా నమాజ్ చేయండి) అని ఆజ్ఞాపించారు. ఈ

ఆదేశం స్త్రీ పురుషులిరువురికీ వర్తిస్తుంది. (బుఖారి)

10) మరిచిపోయి నమాజులో ఎక్కువ లేక తక్కువ రకాతులు చేస్తే సలాంకు ముందు సహూ సజ్దా చేయాలి. (బుఖారి)

11) నమాజ్ చేసే వ్యక్తి తన ముందు నుంచి వెళ్ళేవారి మూలంగా తన నమాజుకు అంతరాయం కలగకుండా ఉండటానికి తన ముందు (రెండు అడుగుల దూరంలో) ఏదయినా వస్తువు ఉంచుకోవాలి. దాన్నే 'సుత్రా' అంటారు. (ఇబ్నెమాజా)

12) దైవప్రవక్త(సల్లం) ఒక వ్యక్తిని ఉదయపు ఫర్జ్ నమాజు తరువాత రెండు రకాతుల నమాజు చేస్తుండగా చూసి "ఉదయపు (ఫర్జ్) నమాజు రెండు రకాతులే కదా! మరి నీవు మరో రెండు రకాతులు ఎందుకు చేసినట్టు?"అని అడిగారు. అందుకు సమాధానంగా అతను "నేను (ఫజర్‌లో) సున్నత్ నమాజ్ చేయలేదు. కనుక ఆ నమాజు ఇప్పుడు చేస్తున్నాను" అని చెప్పాడు. అతని సమాధానం విని దైవప్రవక్త (సల్లం) మౌనంగా ఉండిపోయారు.
(సహీహ్ ఇబ్నె ఖుజైమా,హాకిమ్, బైహఖీ)
దైవప్రవక్త (సల్లం)గారి మౌనం సమ్మతంగానే భావించబడుతుంది.

13) నమాజ్ చేస్తున్న వ్యక్తి ముందు నుంచి వెళ్ళేకంటే నలభై (యేళ్ళు లేక మాసాలు లేక రోజులు) ఎదురు చూస్తూ ఉండటం మేలు. (బుఖారి, ముస్లిం)

నమాజు నియమాలు

నమాజుకు తొమ్మిది నియమాలున్నాయి: 1) ఇస్లామ్ 2) తెలివి 3) మంచి చెడుల విచక్షణ 4) వుజూతో ఉండటం 5) నజాసతె హఖీఖి, హుక్మీలను దూరం చేయటం 6) మర్మావ యవాలను కప్పి ఉంచటం 7) నిర్ణీత సమయం మొదలు కావటం 8) ఖిబ్లా వైపు తిరిగి ఉండటం 9)మనసులో సంకల్పం చేసుకోవటం.

నమాజులోని విధులు (అర్కాన్)

నమాజులో పద్నాలుగు విధులున్నాయి: 1) శక్తి ఉంటే నిలబడి నమాజ్ చేయటం 2) తక్బీరె తహ్రీమా 3) సూరె ఫాతిహా పఠించటం 4) రుకూ 5) రుకూ తర్వాత ఖౌమాలో తిన్నగా నిలబడటం 6) ఏడు అవయవాల మీద సజ్దా చేయటం 7) సజ్దా నుంచి తల పైకెత్తటం 8) రెండు సజ్దాల మధ్య కూర్చోవటం (జల్సా) 9) విధులన్నింటిని ప్రశాంతంగా నిర్వర్తించటం 10) విధులను వాటి వరుస క్రమంలో నిర్వర్తించటం 11) చివరి తషహ్హుద్ 12) తషహ్హుద్ కోసం కూర్చోవటం 13) దైవప్రవక్త (సల్లం) కొరకు దరూద్ పఠించటం 14) ఇరువైపులా సలాం చేయటం.

నమాజ్‌లోని వాజిబ్ అంశాలు

నమాజ్‌లో తప్పనిసరిగా చేయవలసిన వాజిబ్ అంశాలు ఎనిమిది ఉన్నాయి. 1) తక్బీరె తహ్రీమా తర్వాతి మొత్తం తక్బీర్లు 2) ఇమామ్, ముక్తదీలు ఇరువురూ "**సమిఅల్లాహు లిమన్ హమిదహ్**" అని అనటం 2) (ఇమామ్, ముక్తదీ, వ్యక్తిగతంగా నమాజ్ చేసేవాడు) ఎవరైనా రబ్బనా వలకల్ హమ్ద్ అని అనటం 4) రుకూలో "**సుబ్‌హాన రబ్బియల్ అజీమ్**" అని అనటం 5) సజ్దాలో "**సుబ్‌హాన రబ్బియల్ అలా**" అని అనటం 6) రెండు సజ్దాల మధ్య **రబ్బిగ్‌ఫిర్‌లీ** అని అనటం 7) మొదటి తషహ్హుద్ 8) మొదటి తషహ్హుద్ కోసం కూర్చోవటం.

నమాజ్‌లోని సున్నతులు

నమాజ్‌లోని సున్నతులు ఈ క్రింద పేర్కొనబడుతున్నాయి:

1) సనా పఠించటం 2) ఖియామ్‌లో (నిలబడి) ఉన్నప్పుడు ఎడమ అరచేతి వెనుకభాగం మీద కుడి అరచేయి పెట్టుకోవటం 3) తక్బీరె తహ్రీమా కోసం, రుకూ కోసం వంగేటప్పుడు ఇంకా రుకూ నుంచి తల పైకెత్తేటప్పుడు, మొదటి తషహ్హుద్ తర్వాత మూడో రకాత్ కోసం నించునేటప్పుడు, చేతుల వ్రేళ్ళని కలిపి ఉంచి రెండు చేతుల్ని భుజాల వరకు లేక చెవుల వరకు పైకెత్తటం 4) రుకూ లేక సజ్దాలో తస్బీహాలను ఒకటి కంటే

ఎక్కువసార్లు పఠించటం 5) రెండు సజ్దాల మధ్య క్షమాపణ దుఆలను ఒకటి కంటే ఎక్కువసార్లు పఠించటం 6) రుకూలో తలను వీపుకి సమాంతరంగా ఉంచటం 7) సజ్దాలో చేతుల్ని ప్రక్కలకు ఆనించకుండా, పొట్టను తొడలకు ఆనించకుండా, తొడలను పిక్కలకు ఆనించకుండా ఉంచటం. 8) సజ్దాలో మోచేతులను నేలకు తగలకుండా పైకెత్తి ఉంచటం 9) మొదటి తషహ్హుద్‌లో, రెండు సజ్దాల మధ్య ఎడమ పాదాన్ని పరచి దానిమీద కూర్చోవటం, కుడిపాదాన్ని నిలబెట్టి ఉంచటం 10) మూడు మరియు నాలుగు రకాతుల నమాజులో చివరి తషహ్హుద్‌లో 'తవర్రుక్' చేయటం. అనగా కుడికాలుని నిలిపి ఉంచి దాని క్రింద నుంచి ఎడమకాలుని బయటికి తీసి ఎడమ పిరుదుని నేలమీద ఆనించి కూర్చోవటం 11) మొదటి తషహ్హుద్‌లో దరూద్ పఠించటం 12) చివరి తషహ్హుద్‌లో దుఆ పఠించటం 13) ఫజ్ర్, జుమా, ఈదైన్, ఇస్తిస్ఖా, మగ్రిబ్, ఇషా మొదటి రెండు రకాతుల్లో బిగ్గరగా ఖుర్ఆన్ పఠించటం 14) జుహ్ర్, అస్ర్, మగ్రిబ్ నమాజులోని మూడవ రకాతులో మరియు ఇషాలోని చివరి రెండు రకాతుల్లో ఖుర్ఆన్ మెల్లగా పఠించటం. 15) ఫాతిహా సూరాతోపాటు ఖుర్ఆన్‌లోని కొంతభాగం పఠించటం 16) రుకూ నుంచి తల పైకెత్తిన తర్వాత ఇమామ్, ముక్తదీ, ఒంటరిగా నమాజ్ చేసే వ్యక్తి ఎవరయినా 'రబ్బనా వలకల్ హమ్ద్' కంటే ఎక్కువ పదాలు పఠించటం 17) రుకూలో మోకాలి చిప్పలను పట్టుకున్నప్పుడు వ్రేళ్లను వదులుగా ఉంచటం.

(పైన పేర్కొనబడిన వివరాలన్నీ అల్లామా ఇబ్నె బాజ్‌గారి పుస్తకం నుంచి తీసుకోబడ్డాయి. నియమాల నుంచి సున్నతుల వరకు)

నమాజ్ చేసే మస్నూన్ పద్ధతి

దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు:

మీరు నన్ను ఏ విధంగానయితే నమాజ్ చేస్తుండగా చూశారో మీరు కూడా అదే విధంగా నమాజ్ చేయండి. (బుఖారి)

మొదటి రకాతు: ముందు వుజూతో ఉండి ఖిబ్లా వైపు తిరిగి తిన్నగా నిలబడాలి. చేయవలసిన నమాజు గురించి మనసులో సంకల్పించుకోవాలి. (సంకల్పాన్ని నోటితో పలకటం ధర్మంలో ఓ కొత్త పోకడ. కనుక సంకల్పాన్ని నోటితో పలకరాదు). తర్వాత చేతుల వ్రేళ్ళు వదులుగా ఉంచి చేతులు పైకెత్తాలి (ముస్లిం). తక్బీరె తహ్రీమా అనగా 'అల్లాహు అక్బర్' అని చెప్పి కుడి అరచేతిని ఎడమ చేయి మణికట్టు మీద ఉంచి రొమ్ము మీద కట్టుకోవాలి (సహీహ్ ఇబ్నె ఖుజైమా, అబూదావూద్). తక్బీరె తహ్రీమా తర్వాత చేతులు కట్టుకొని నిలబడటాన్ని ఖియామ్ అని అంటారు. ఖియామ్ స్థితిలో దృష్టి సజ్దా చేసే చోట్లో ఉండాలి (బైహఖీ). తర్వాత శబ్దం రాకుండా నోట్లోనే ప్రారంభ దుఆ పఠించాలి.

﴿اَللّٰهُمَّ بَاعِدْ بَيْنِيْ وَبَيْنَ خَطَايَايَ كَمَا بَاعَدْتَّ بَيْنَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ اَللّٰهُمَّ نَقِّنِيْ مِنْ خَطَايَايَ كَمَا يُنَقَّى الثَّوْبُ الْاَبْيَضُ مِنَ الدَّنَسِ اَللّٰهُمَّ اغْسِلْنِيْ مِنْ خَطَايَايَ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ﴾ (بخاری ومسلم)

1. "అల్లాహుమ్మ! బాయిద్ బైనీ వబైన ఖతాయాయ కమా బాఅత్త బైనల్ మష్రిఖి వల్ మగ్రిబి అల్లాహుమ్మ నఖ్ఖినీ మిన్ ఖతాయాయ కమా యునఖ్ఖ్సౌబుల్ అబ్'యజు మినద్దనసి అల్లాహుమ్మగ్'సిల్'నీ మిన్ ఖతాయాయ బిల్ మాయి వస్సల్'జి, వల్ బరది."

అల్లాహ్ ! నాకూ, నా పాపాలకూ మధ్య తూర్పు పడమరల మధ్య ఉన్నంత దూరాన్ని సృష్టించు. అల్లాహ్ ! తెల్లని వస్త్రాన్ని మాలిన్యం నుండి శుభ్రం చేసినట్లు నన్ను కూడా పాపాల నుండి పరిశుద్ధం చెయ్యి. అల్లాహ్! నా పాపాలను నీటితో, మంచుతో, వడగళ్ళతో ప్రక్షాళనం చెయ్యి. (బుఖారి,ముస్లిం)

లేక ఈ దుఆ పఠించాలి.

﴿سُبْحَانَكَ اللّٰهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ وَتَعَالٰى جَدُّكَ وَلَا اِلٰهَ غَيْرُكَ﴾(ابو داؤد)

"సుబ్'హానకల్లాహుమ్మ వబిహమ్దిక వతబారకస్ముక వ తఆలా జద్దుక వలా ఇలాహ గైరుక"

ఓ అల్లాహ్! నీవు పరిశుద్ధుడవు. నేను నిన్ను స్తుతిస్తున్నాను. నీ నామం శుభవంతమైనది. నీ ప్రాభవం ఎంతో గొప్పది. నీవు తప్ప వేరొక ఆరాధ్య దేవుడు లేదు. (తిర్మిజీ,నసాయి)

ఆరంభ దుఆ తరువాత మెల్లిగా

اَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيْمِ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

'అవూజు బిల్లాహి మినష్షయితా నిర్రజీమ్. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్" పఠించాలి.

ఫజ్ర్, మగ్రిబ్, ఇషాల ఫర్జ్ నమాజులోని మొదటి రెండు రకాతుల్లో ఫాతిహా సూరా బిగ్గరగా పఠించాలి. జుహ్ర్. అస్ర్ నమాజుల్లో ఫాతిహా సూరా అన్ని రకాతుల్లోనూ మెల్లిగా పఠించాలి. ప్రతి నమాజులో- అది ఫర్జ్ అయినా సున్నత్ అయినా నఫిల్ అయినా లేక బిగ్గరగా ఖుర్ఆన్ పఠించే నమాజ్ అయినా, మెల్లిగా ఖుర్ఆన్ పఠించే నమాజ్ అయినా ప్రతి ఒక్కడూ- అతను ఇమామ్ అయినా ముక్తదీ అయినా లేక ఒంటరిగా నమాజ్ చేస్తున్న వాడయినా అందరూ ఫాతిహా సూరా పఠించటం విధి. ఎందుకంటే ఫాతిహా సూరా లేకుండా నమాజ్ నెరవేరదు. (బుఖారి, ముస్లిం)

వేరొక హదీసులో దైవప్రవక్త (సల్లం) సూరె ఫాతిహా చదవని నమాజు అసంపూర్ణమైనదని మూడుసార్లు అన్నారు. (ముస్లిం)

మెల్లిగా ఖుర్ఆన్ పఠించే సిర్రీ-నమాజులో అయినా, బిగ్గరగా ఖుర్ఆన్ పఠించే (జహ్రీ) నమాజులో అయినా ముక్తదీ బిస్మిల్లాహ్ మరియు సూరె ఫాతిహాలు మెల్లిగా పఠించాలి.

జహ్రీ నమాజుల్లో **"వలజ్జాల్లీన్"** అన్నప్పుడు ఇమామ్, ముక్తదీలు ఇరువురూ బిగ్గరగా సాగదీసి మరీ ఆమీన్ అని పలకాలి. (తిర్మిజీ, అబూ దావూద్)

సిర్రీ నమాజుల్లో సూరె ఫాతిహాతోపాటు ఆమీన్ కూడా మెల్లిగా పఠించాలి. (బుఖారి. ముస్లిం-189వ అంశం)

ముక్తదీ జహ్రీ నమాజులోనయినా, సిర్రీ నమాజు లోనయినా కేవలం సూరె ఫాతిహా మాత్రమే పఠించాలి. వేరే ఏ సూరా పఠించనవసరం లేదు. (బుఖారి)

సూరె ఫాతిహా తర్వాత ఇమామ్ మరియు ఒంటరిగా నమాజ్ చేసే వ్యక్తి - ఇద్దరూ ఖుర్ఆన్‌లోని ఏదయినా సూరా లేక ఖుర్ఆన్‌లో తమకు గుర్తున్నది పఠించుకోవాలి. జహ్రీ నమాజుల్లో బిగ్గరగానూ, సిర్రీ నమాజుల్లో మెల్లిగానూ పఠించాలి. (బుఖారీ)

ఒంటరిగా నమాజ్ చేసేవాడయితే సున్నతులు, నఫిళ్ల లోని అన్ని రకాతుల్లోనూ ఫాతిహా సూరా తర్వాత మరేదయినా సూరా పఠించాలి.

ఫాతిహా సూరా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

﴿اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ، الرَّحْمٰنِ الرَّحِيْمِ ، مٰلِكِ يَوْمِ الدِّيْنِ ، اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ، اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ، صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ، غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ ، وَلَا الضَّآلِّيْنَ﴾ (ابو داؤد، وترمذی)

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

"అల్‌హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మా నిర్రహీం. మాలికి యౌమిద్దీన్. ఇయ్యాక నాబుదు

వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్‌దినస్సిరాతల్ ముస్త ఖీమ్. సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిమ్. గైరిల్ మగ్‌జూబి అలైహిమ్ వలజ్జాల్లీన్".

అనంతకరుణామయుడు అపారకృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

(సకల స్తోత్రాలు సర్వ లోకాలకూ ప్రభువైన అల్లాహ్‌కే శోభిస్తాయి. ఆయన అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు. ప్రళయ దిన అధినేత. అల్లాహ్! మేము నిన్నే ఆరాధిస్తున్నాం. సహాయం కొరకు నిన్నే అర్థిస్తున్నాం. మాకు సన్మార్గం చూపించు. మమ్మల్ని నీ అనుగ్రహానికి పాత్రులయిన వారి మార్గంలో నడిపించు. నీ ఆగ్రహానికి గురికాని వారి, మార్గ భ్రష్టులు కాని వారి మార్గంలో నడిపించు.

1. సూరహ్ అస్ర్ سورة العصر

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

﴿وَالْعَصْرِ﴾ ﴿اِنَّ الْاِنْسَانَ لَفِيْ خُسْرٍ﴾ ﴿اِلَّا الَّذِيْنَ آمَنُوْا وَعَمِلُوْا الصَّالِحَاتِ وَتَوَاصَوْا بِالْحَقِّ وَتَوَاصَوْا بِالصَّبْرِ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

వల్ అస్ర్. ఇన్నల్ ఇన్‌సాన లఫీ ఖుస్ర్. ఇల్లల్లజీన ఆమనూ వ అమిలుస్సాలిహాతి వతవాసౌ బిల్ హఖ్. వ తవాసౌబిస్సబ్ర్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

కాలం సాక్షిగా! నిస్సందేహంగా మానవుడు పెద్ద నష్టానికి గురిఅయి ఉన్నాడు. విశ్వసించి సత్కార్యాలు చేస్తూ ఉండేవారూ, ఒకరికొకరు సత్యోపదేశం, సహనబోధ చేసుకునే వారూ తప్ప.

2. సూరహ్ ఫీల్ سورة الفيل

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ اَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِاَصْحٰبِ الْفِيْلِ ﴾ ﴿ اَلَمْ يَجْعَلْ كَيْدَهُمْ فِيْ تَضْلِيْلٍ ﴾

﴿ وَاَرْسَلَ عَلَيْهِمْ طَيْرًا اَبَابِيْلَ ﴾ ﴿ تَرْمِيْهِمْ بِحِجَارَةٍ مِّنْ سِجِّيْلٍ ﴾

﴿ فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّاْكُوْلٍ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

అలమ్ తర కైఫ ఫఅల రబ్బుక బిఅస్హాబిల్ ఫీల్. అలమ్ యజ్అల్ కైదహుమ్ ఫీ తజ్లీల్. వ అర్సల అలైహిమ్ తైరన్ అబాబీల్. తర్మీహిమ్ బిహిజారతిమ్ మిన్ సిజ్జీల్. ఫజఅలహుమ్ కఅస్ ఫిమ్ మాకూల్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

ఏనుగుల వారిపట్ల నీ ప్రభువు ఎలా వ్యవహరించాడో నీవు చూడలేదా? ఆయన వారి కుట్రను భగ్నం చెయ్యలేదా? ఆయన వారిపైకి పక్షుల్ని గుంపులు గుంపులుగా పంపాడు. అవి మట్టి కాల్చగా తయారయిన కంకర రాళ్లను వారిపైకి

విసరి వేస్తూండేవి. చివరికి వారి స్థితిని (పశువులు) తినేసిన పొట్టు మాదిరిగా మార్చివేశాడు.

3. సూరహ్ ఖురైష్ سورة القريش

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ لِاِيْلٰفِ قُرَيْشٍ ﴾ ﴿ اٖلٰفِهِمْ رِحْلَةَ الشِّتَآءِ وَالصَّيْفِ ﴾

﴿ فَلْيَعْبُدُوْا رَبَّ هٰذَا الْبَيْتِ ﴾ ﴿ اَلَّذِيْٓ اَطْعَمَهُمْ مِّنْ جُوْعٍ وَّاٰمَنَهُمْ مِّنْ خَوْفٍ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

లిఈలాఫి ఖురైష్. ఈలాఫిహిమ్ రిహ్లతష్ షితాయి వస్సైఫ్. ఫల్యాబుదూ రబ్బ హాజల్ బైత్. అల్లజీ అత్అమహుమ్ మిన్జూఅ్, వ ఆమనహుమ్ మిన్ ఖౌఫ్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

చూడండి, ఖురైష్ ప్రజలు ఎలా అలవాటు పడ్డారో! చలికాలంలోనూ, ఎండాకాలంలోనూ ప్రయాణాలకు ఎలా అలవాటుపడ్డారో! కనుక వారు ఈ ఆలయ ప్రభువును ఆరాధించాలి. ఆయన వారికి ఆహారమిచ్చి ఆకలిబాధ నుండి కాపాడాడు; శాంతిని ప్రసాదించి భయం నుండి కాపాడాడు.

4. సూరహ్ మాఊన్ سورة الماعون

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ اَرَءَيْتَ الَّذِيْ يُكَذِّبُ بِالدِّيْنِ ﴾ ﴿ فَذٰلِكَ الَّذِيْ يَدُعُّ الْيَتِيْمَ ﴾

﴿ وَلَا يَحُضُّ عَلٰى طَعَامِ الْمِسْكِيْنِ﴾ ﴿ فَوَيْلٌ لِّلْمُصَلِّيْنَ ﴾ ﴿ الَّذِيْنَ هُمْ عَنْ صَلَاتِهِمْ سَاهُوْنَ ﴾
﴿ الَّذِيْنَ هُمْ يُرَآءُوْنَ ﴾ ﴿ وَيَمْنَعُوْنَ الْمَاعُوْنَ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

అరఐతల్లజీ యుకజ్జిబు బిద్దీన్. ఫజాలికల్లజీ యదుఉ్వల్ యతీమ్. వలా యహాజ్జు అలా తఆమిల్ మిస్కీన్ ఫవైలుల్లిల్ ముసల్లీన్. అల్లజీన హుమ్ అన్ సలాతిహిమ్ సాహూన్ అల్లజీనహుమ్ యురావూన్, వయమ్నవూనల్ మావూన్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

పరలోక శిక్షను, బహుమానాన్ని తిరస్కరించే వ్యక్తిని నీవు చూశావా? అతడే అనాథులను కసరి కొట్టేవాడు, పేదవాళ్ళకు అన్నం పెట్టు అని ప్రోత్సహించనివాడు. పోతే, తమ నమాజుల పట్ల అశ్రద్ధవహించేవారు, ప్రదర్శనాబుద్ధితో వ్యవహరించేవారు, వాడుకునే మాములు వస్తువులను (ప్రజలకు) ఇవ్వటానికి వెనుకాడేవారు సర్వనాశనమవుతారు.

5. సూరహ్ కౌసర్ سورة الكوثر

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ اِنَّا اَعْطَيْنٰكَ الْكَوْثَرَ ﴾ ﴿ فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ ﴾ ﴿ اِنَّ شَانِئَكَ هُوَ الْاَبْتَرُ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

ఇన్నా ఆతైనాకల్ కౌసర్, ఫసల్లి లిరబ్బిక వన్హర్ ఇన్న షానిఅక హువల్ అబ్తర్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

(ప్రవక్తా!) మేము నీకు కౌసర్‌ను ప్రసాదించాము. కనుక నీవు నీ ప్రభువు కొరకే నమాజు చెయ్యి. ఖుర్బానీ కూడా ఇవ్వు. నిస్సందేహంగా నీ శత్రువే నామరూపాలు లేకుండా పోయే వాడు.)

6. సూరహ్ కాఫిరూన్ سورة الكافرون

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ قُلْ يٰٓاَيُّهَا الْكٰفِرُوْنَ ﴾ ﴿ لَآ اَعْبُدُ مَا تَعْبُدُوْنَ ﴾ ﴿ وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ﴾
﴿ وَلَآ اَنَا عَابِدٌ مَّا عَبَدْتُّمْ ﴾ ﴿ وَلَآ اَنْتُمْ عٰبِدُوْنَ مَآ اَعْبُدُ ﴾ ﴿ لَكُمْ دِيْنُكُمْ وَلِيَ دِيْنِ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్, లా ఆబుదు మా తాబుదూన్. వలా అంతుమ్ ఆబిదూన మాఆబుద్. వలా అన ఆబిదుమ్ మ్మాఅబత్తుమ్. వలా అంతుమ్ ఆబిదూన మా ఆబుద్. లకుమ్ దీనుకుమ్ వలియదీన్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

ఇలా ప్రకటించు, ఓ అవిశ్వాసులారా! మీరు ఆరాధించే వాటిని నేను ఆరాధించను. అలాగే నేను ఆరాధించే ఆయన్ని మీరు ఆరాధించరు. మీరు ఆరాధిస్తున్న వాటిని నేను ఆరాధించే వాణ్ణికాను. అలాగే నేను ఆరాధించే ఆయన్ని మీరు ఆరాధించే వారు కారు. మీ ధర్మం మీదే, నా ధర్మం నాదే.

7. సూరహ్ నస్ర్ سورة النصر

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ اِذَا جَآءَ نَصْرُ اللّٰهِ وَالْفَتْحُ ﴾ ﴿ وَرَاَيْتَ النَّاسَ يَدْخُلُوْنَ فِيْ دِيْنِ اللّٰهِ اَفْوَاجًا ﴾ فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ اِنَّهٗ كَانَ تَوَّابًا ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

ఇజా జాఅనస్రుల్లాహి వల్ ఫత్హు వరఐతన్నాస యద్ఖులూన ఫీ దీనిల్లాహి అఫ్వాజా. ఫసబ్బిహ్ బిహమ్ది రబ్బిక వస్తగ్ఫిర్హు ఇన్నహూ కాన తవ్వాబా.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

అల్లాహ్ సహాయం వచ్చినప్పుడు, విజయ భాగ్యం లభించినప్పుడు ప్రజలు తండోప తండాలుగా అల్లాహ్ ధర్మంలో ప్రవేశించటాన్ని నీవు చూసినప్పుడు (ప్రవక్తా!) నీవు నీ ప్రభువు

స్తోత్రంతో పాటు ఆయన పవిత్ర నామాన్ని స్మరించు. ఇంకా ఆయన మన్నింపును వేడుకో. నిస్సందేహంగా ఆయన పశ్చాత్తాపాన్ని ఎంతగానో అంగీకరించేవాడు.

8. సూరహ్ లహబ్ سورة اللَّهَب

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ تَبَّتْ يَدَآ اَبِيْ لَهَبٍ وَّتَبَّ ﴾ ﴿ مَآ اَغْنٰى عَنْهُ مَالُهٗ وَمَا كَسَبَ ﴾

﴿ سَيَصْلٰى نَارًا ذَاتَ لَهَبٍ ﴾ وَامْرَاَتُهٗ حَمَّالَةَ الْحَطَبِ ﴾

﴿ فِيْ جِيْدِهَا حَبْلٌ مِّنْ مَّسَدٍ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

తబ్బత్ యదా అబీ లహబిం వ్వతబ్బ్. మాఅగ్నా అన్హు మాలుహూ వమా కసబ్. సయస్లా నారన్ జాత లహబ్, వమ్రఅతుహూ హమ్మాలతల్ హతబ్, ఫీజీదిహా హబ్లుమ్మిమ్మసద్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

అబూలహబ్ చేతులు విరిగిపోయాయి! అతడు సర్వ నాశనం అయిపోయాడు. అతడి ఆస్తిపాస్తులు, అతడి సంపాదన

అంతా దేనికీ పనికిరాకుండా పోయింది. చివరికి అతడు తప్పకుండా భగభగమండే అగ్నిలో పడవేయబడతాడు. అంతేకాదు (అతడితోపాటు) అతడి భార్య కూడ అందులో పడవేయబడతుంది. ఆమె చాడీలు చెబుతూ కలహాలు రేపే స్త్రీ. ఆమె మెడలో బాగా పేనిన ఒక త్రాడు ఉంటుంది.

9. సూరహ్ ఇఖ్లాస్ سورة الاخلاص

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ﴾ ﴿ اَللّٰهُ الصَّمَدُ ﴾ ﴿ لَمْ يَلِدْ وَلَمْ يُوْلَدْ ﴾

﴿ وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

ఖుల్ హువల్లాహు అహద్. అల్లాహుస్సమద్. లమ్ యలిద్ వలమ్ యూలద్. వలమ్ యకుల్లహూ కుఫువన్ అహద్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

ఇలా చెప్పెయ్యి, ఆయన అల్లాహ్, అద్వితీయుడు. అల్లాహ్ నిరపేక్షాపరుడు. ఎవరి ఆధారమూ, ఎవరి అక్కరా లేనివాడు: అందరూ ఆయనపై ఆధారపడేవారే. ఆయనకు సంతానం ఎవరూ లేరు. ఆయన కూడా ఎవరి సంతానమూ కాదు. ఆయనకు సరిసమానుడు ఎవరూ లేరు.

10. సూరహ్ ఫలఖ్ سورة الفلق

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ قُلْ اَعُوْذُ بِرَبِّ الْفَلَقِ ﴾ ﴿ مِنْ شَرِّ مَا خَلَقَ ﴾ ﴿ وَمِنْ شَرِّ غَاسِقٍ اِذَا وَقَبَ ﴾

﴿ وَمِنْ شَرِّ النَّفّٰثٰتِ فِى الْعُقَدِ ﴾ ﴿ وَمِنْ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

ఖుల్ అవూజు బిరబ్బిల్ ఫలఖ్. మిన్ షర్రి మాఖలఖ్. వ మిన్ షర్రి గాసిఖిన్ ఇజా వఖబ్, వమిన్ షర్రిన్నఫ్ఫాసాతి ఫిల్ ఉఖద్. వమిన్ షర్రి హాసిదిన్ ఇజా హసద్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

ఇలా అను: నేను ఉదయం ప్రభువు శరణు కోరుతున్నాను- ఆయన సృష్టించిన ప్రతిదాని కీడు నుండి, కమ్ముకునే చీకటిరాత్రి కీడు నుండి, ముడులపై మంత్రించేవారి కీడు నుండి, అసూయాపరుడు అసూయ చెందేటప్పటి కీడు నుండి.

11. సూరహ్ నాస్ سورة الناس

﴿ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ﴾

﴿ قُلْ اَعُوْذُ بِرَبِّ النَّاسِ ﴾ ﴿ مَلِكِ النَّاسِ ﴾ ﴿ اِلٰهِ النَّاسِ ﴾ ﴿ مِنْ شَرِّ الْوَسْوَاسِ الْخَنَّاسِ ﴾

﴿ اَلَّذِىْ يُوَسْوِسُ فِىْ صُدُوْرِ النَّاسِ ﴾ ﴿ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ ﴾

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

ఖుల్ అవూజు బిరబ్బిన్నాస్, మలికిన్నాస్. ఇలాహిన్నాస్, మిన్ షర్రిల్ వస్వాసిల్ ఖన్నాస్, అల్లజీ యువస్విసు ఫీ సుదూరిన్నాస్. మినల్ జిన్నతి వన్నాస్.

అనంతకరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

ఇలా అను: నేను మానవుల ప్రభువు. మానవుల చక్రవర్తి, మానవుల ఆరాధ్యదైవం (అయిన అల్లాహ్) శరణు కోరుతున్నాను - దుష్టభావాలు రేకెత్తించేవాడి కీడు నుండి, వాడు మాటిమాటికీ మరలివస్తూ ప్రజల మనసుల్లో దుష్ట భావాలను రేకెత్తిస్తాడు, వాడు జిన్నాతు జాతికి చెందినవాడైనా కావచ్చు లేదా మానవ జాతికి చెందిన వాడైనా కావచ్చు.

ఖుర్ఆన్ పఠించిన తర్వాత కాసేపు ఆగి శ్వాస తీసుకొని మళ్ళీ రుకూ చేయాలి. (అబూదావూద్, హాకిమ్)

రుకూ

రుకూలోకి వెళ్ళేటప్పుడు 'అల్లాహు అక్బర్' అంటూ రఫేయదైన్ చేయాలి (చేతులు పైకెత్తాలి) (బుఖారి). రుకూలో రెండు చేతులతో మోకాలి చిప్పలను గట్టిగా పట్టుకోవాలి (బుఖారీ, ముస్లిం). ఆ సమయంలో చేతులు ప్రక్కలకు

తగలకుండా వాటిని తిన్నగా ఉంచాలి (అబూ దావూద్). మోకాళ్ళ మీద చేతుల వ్రేళ్ళు విడివిడిగా ఉంచాలి. (అబూదావూద్)

రుకూలో వీపుని మిక్కిలి తిన్నగా ఉంచాలి. తలను వీపుకంటే ఎత్తుగాగాని పల్లంగాగాని ఉంచరాదు. (ముస్లిం)

ప్రశాంతంగా రుకూ చేయాలి. లేకపోతే నమాజ్ సరిగ్గా నెరవేరదు. (ముస్లిం)

రుకూలోని దుఆలు: క్రింద పేర్కొనబడుతున్న మూడు దుఆల్లో ఏదయినా ఒక దుఆ కనీసం మూడుసార్లు పఠించాలి. ఎక్కువంటే ఎన్నిసార్లు అయినా పఠించవచ్చు. అయితే బేసి సంఖ్యలో పఠించటం అభిలషణీయం.

1) సుబ్హాన రబ్బియల్ అజీమ్ ﴿سُبْحَانَ رَبِّيَ الْعَظِيمِ﴾

నేను మహోన్నతుడైన నా ప్రభువు పవిత్రతను కొనియాడుతున్నాను. (అబూదావూద్)

سُبْحَانَكَ اَللّٰهُمَّ رَبَّنَا وَ بِحَمْدِكَ اَللّٰهُمَّ اغْفِرْلِيْ

2) సుబ్హానకల్లాహుమ్మ రబ్బనా వబిహమ్దిక అల్లాహుమ్మగ్ ఫిర్లీ

ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు. మా ప్రభూ! మేము నిన్ను స్తుతిస్తున్నాం. ఓ అల్లాహ్! నన్ను క్షమించు. (బుఖారి, ముస్లిం)

﴿سُبُّوحٌ قُدُّوسٌ رَبُّ الْمَلٰئِكَةِ وَالرُّوحِ﴾(مسلم)

3) సుబ్బాహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్రూహ్

దూతల మరియు ఆత్మ (జిబ్రయీల్)ల ప్రభువే అత్యంత పవిత్రుడు. లోపాలకు అతీతుడు. (ముస్లిం)

రుకూ సజ్దాల్లో ఖుర్ఆన్ పఠించరాదు. (ముస్లిం)

ఖౌమాలోని దుఆలు: రుకూ నుంచి పైకి లేచేటప్పుడు చేతుల్ని భుజాల వరకు లేక చెవుల వరకు పైకెత్తాలి. అనగా రఫే యదైన్ చేయాలి. తిన్నగా నిలబడాలి. తర్వాత سَمِعَ اللّٰهُ لِمَنْ حَمِدَهُ "సమిఅల్లాహు లిమన్ హమిదహ్" అని అనాలి. (అంటే తనను స్తుతించినవాని స్తోత్రాన్ని అల్లాహ్ విన్నాడు అని దాని భావం). తర్వాత "రబ్బనా వ లకల్ హమ్ద్" (ప్రభూ! స్తోత్రం నీకే చెల్లుతుంది) అని అనాలి (బుఖారీ). ముక్తదీ అయిన పక్షంలో

﴿رَبَّنَا وَلَكَ الْحَمْدُ حَمْدًا كَثِيرًا طَيِّبًا مُبَارَكًا فِيهِ﴾(بخاری)

"రబ్బనా వ లకల్ హమ్ద్ హమ్దన్ కసీరన్ తయ్యిబన్ ముబారకన్ ఫీహి" అని అనాలి. (బుఖారి)

సజ్దా గురించి

ఖౌమా దుఆలు పఠించిన తర్వాత 'అల్లాహు అక్బర్' అంటూ సజ్దా కోసం వంగాలి. (బుఖారి, ముస్లిం)

సజ్దాలోని దుఆలు: క్రింద పేర్కొనబడుతున్న మూడు దుఆల్లో ఏదయినా ఒక దుఆ కనీసం మూడుసార్లు పఠించాలి. ఎక్కువంటే ఎన్నిసార్లు అయినా పఠించవచ్చు. అయితే బేసి సంఖ్యలో పఠించటం అభిలషణీయం.

1. సుబ్హాన రబ్బియల్ ఆలా سُبْحَانَ رَبِّيَ الْأَعْلَىٰ

(మహోన్నతుడైన నా అల్లాహ్ పరిశుద్ధుడు) (నసాయి, తిర్మిజీ)

سُبْحَانَكَ اللّٰهُمَّ رَبَّنَا وَبِحَمْدِكَ اللّٰهُمَّ اغْفِرْلِيْ

2) సుబ్హానకల్లాహుమ్మ రబ్బనా వబిహమ్దిక అల్లాహుమ్మగ్ ఫిర్లీ

ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు. మా అల్లాహ్! మేము నిన్ను స్తుతిస్తున్నాం. ఓ అల్లాహ్! నన్ను క్షమించు. (బుఖారి, ముస్లిం)

﴿سُبُّوحٌ قُدُّوسٌ رَبُّ الْمَلٰئِكَةِ وَالرُّوحِ﴾(مسلم)

3) సుబ్బూహున్ ఖుద్దూసున్ రబ్బుల్ మలాయికతి వర్రూహ

దూతల మరియు ఆత్మ (జిబ్రయీల్)ల అల్లాహ్ అత్యంత పవిత్రుడు. లోపాలకు అతీతుడు.

(ముస్లిం, అబూ దావూద్-872)

సజ్దాలోకి వెళ్ళేటప్పుడు ముందుగా చేతులు నేల మీద ఆనించాలి. తర్వాత మోకాళ్ళు ఆనించాలి. చివరగా ముక్కు, నుదురు నేలకు ఆనించాలి. (ఇబ్నె ఖుజైమా, అబూదావూద్). సజ్దాలో ఏడు అవయవాలు నేలకు ఆనటం విధి.

జల్సా

తర్వాత సజ్దా నుంచి 'అల్లాహు అక్బర్' అంటూ తల పైకెత్తాలి. ఎడమ కాలుని నేలమీద పరచి దానిమీద కూర్చోవాలి. కుడి కాలిని నిలిపి ఉంచాలి. కాళ్ళ వ్రేళ్ళు ఖిబ్లా వైపున ఉండాలి. కుడిచెయ్యి కుడి తొడ మీద, ఎడమ చేయి ఎడమ తొడమీద ఉండాలి. వ్రేళ్ళు ఖిబ్లా వైపు మోకాళ్ళ దగ్గర ఉండాలి. (అబూదావూద్, ముస్లిం)

జల్సాలో ప్రతి అవయవం దాని స్థానంలోకి వచ్చేదాకా ప్రశాంతంగా కూర్చొని ఈ దుఆ పఠించాలి:

﴿اَللّٰهُمَّ اغْفِرْلِيْ وَارْحَمْنِيْ وَعَافِنِيْ وَاهْدِنِيْ وَارْزُقْنِيْ﴾ (ترمذی)

"అల్లాహుమ్మగ్ఫిర్లీ వర్హమ్నీ వహ్దీనీ వ ఆఫినీ వర్ జుఖ్నీ."

ఓ అల్లాహ్! నన్ను క్షమించు. నామీద దయజూపు. నన్ను సన్మార్గాన నడిపించు. నన్ను క్షేమంగా ఉంచు. నాకు ఉపాధినొసగు. (అబూదావూద్)

గమనిక: దైవప్రవక్త (సల్లం) గారి రుకూ, సజ్దా, ఖౌమ మరియు రెండు సజ్దాల మధ్య జల్సా అన్నీ దాదాపు సమానంగా ఉండేవి. (బుఖారి)

రెండవ సజ్దా: జల్సా నుంచి 'అల్లాహు అక్బర్' అంటూ రెండవ సజ్దాలోకి వెళ్ళిపోవాలి. తొలి సజ్దా మాదిరిగా రెండవ సజ్దాను కూడా ప్రశాంతంగా చేయాలి. ఇందులో కూడా మొదటి సజ్దాలో చేసిన దుఆలే చేయాలి.

జల్సాయె ఇస్తిరాహత్: రెండవ సజ్దా నుంచి అల్లాహు అక్బర్ అంటూ తలపైకెత్తాలి. జల్సాలో (అనగా రెండు సజ్దాల మధ్య కూర్చున్న) మాదిరిగా కూర్చోవాలి. దీనినే జల్సయె ఇస్తిరాహత్ అని అంటారు. ఈ జల్సాలో ఎలాంటి దుఆలు లేవు. జల్సయె ఇస్తిరాహత్ చేయటం మస్నూన్. (బుఖారి)

ఇక్కడి వరకు నమాజులోని ఒక రకాతు మస్నూన్ పద్ధతి ప్రకారం పూర్తయింది.

రెండవ రకాతు: జల్సయె ఇస్తిరాహత్ నుంచి రెండవ రకాతు కోసం పైకి లేచేటప్పుడు చేతులు నేలకు ఆనించి వాటి ఆధారంగానే లేచి నించోవాలి (బుఖారి). తిన్నగా నిలబడి మొదటి రకాతు లాగానే రెండవ రకాతు చేయాలి. కాని ఇందులో ప్రారంభ దుఆ చేయకూడదు. ఫాతిహా సూరా చదవటం మొదలుపెట్టాలి (ముస్లిం, అబూ అవానా). ఫాతిహా

సూరా తర్వాత మరేదయినా సూరా లేక కనీసం కొన్ని ఆయతులు పఠించాలి. ఆ తర్వాత రఫే యదైన్ చేస్తూ రుకూ చేయాలి. ఆ తర్వాత రఫే యదైన్, ఆ తర్వాత ఖౌమ, ఆ తర్వాత మొదటి రకాతులో మాదిరిగా రెండు సజ్దాలు.

మొదటి ఖాయిదా, తషహ్హుద్: రెండవ రకాతులోని రెండవ సజ్దా తర్వాత రెండు సజ్దాల మధ్య కూర్చునే విధంగా కూర్చోవాలి. అనగా ఎడమ పాదం పరిచి దాని మీద కూర్చోవాలి. కుడికాలు నిలిపి ఉంచాలి. ఆ తర్వాత కుడి చెయ్యి కుడి తొడమీద, ఎడమ చెయ్యి ఎడమ తొడ మీద మోకాళ్ళ దగ్గర ఉంచాలి. కుడిచేతి వ్రేళ్ళన్నింటిని ముడుచుకోవాలి. చూపుడు వ్రేలిని మాత్రం బయటికి తీసి దాన్ని ఖిబ్లావైపు పైకి లేపాలి (ముస్లిం). బొటన వ్రేలు మధ్యవ్రేలికి తగిలించాలి. ఆ రెండింటిని ఒక వలయంలాగా ఏర్పరచుకోవాలి. తషహ్హుద్ పఠించాలి. తషహ్హుద్ పఠిస్తూ ఉన్నప్పుడు చూపుడు వ్రేలిని కదిలిస్తూ ఉండాలి. (అబూదావూద్)

ఈ వ్రేలి కదిలింపు షైతాన్ పాలిట కత్తి లేక ఈటె పాడుపు కంటే తీవ్రంగా ఉంటుంది. చూపుడు వ్రేలు కాస్తంత వంగి ఉండాలి (అబూ దావూద్). సైగ చేసేటప్పుడు దృష్టి వ్రేలిమీద ఉండాలి. (ముస్లిం)

తషహ్హుద్

﴿اَلتَّحِيَاتُ لِلّٰهِ وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ اَلسَّلَامُ عَلَيْكَ اَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللّٰهِ وَبَرَكَاتُهُ اَلسَّلَامُ عَلَيْنَا وَعَلٰى عِبَادِ اللّٰهِ الصَّالِحِيْنَ اَشْهَدُ اَنْ لَا اِلٰهَ اِلَّا اللّٰهُ وَاَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ﴾ (بخاری ومسلم)

అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు అస్సలాము అలైక అయ్యుహన్నబియ్యు వ రహ్మతుల్లాహి వ బరకాతుహూ అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లాహిస్సాలిహీన్ అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు. వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ (ముస్లిం)

శుభప్రదమైన దేహపరమైన, ధనపరమైన ఆరాధనలన్నీ అల్లాహ్‌కే చెల్లుతాయి. ఓ ప్రవక్తా! మీకు శాంతి కలుగుగాక! మీకు దేవుని కారుణ్యం, ఆయన శుభాలు ప్రాప్తమవుగాక! మాకూ ఇంకా సదాచార సంపన్నులైన దాసులందరికీ శాంతికల్గుగాక! అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్ (సల్లం) దేవుని దాసుడు మరియు ఆయన ప్రవక్త అని కూడా నేను సాక్ష్యమిస్తున్నాను. (ముస్లిం)

రెండు రకాతుల నమాజ్ అయితే, (అనగా ఇక్కడితో నమాజ్ ఆపేసి సలాం చేయదలిస్తే)తషహ్హుద్ తర్వాత దరూద్ పఠించాలి.

దరూద్

﴿اَللّٰهُمَّ صَلِّ عَلٰى مُحَمَّدٍ وَعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا صَلَّيْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ ،اَللّٰهُمَّ بَارِكْ عَلٰى مُحَمَّدٍ وَعَلٰى اٰلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلٰى اِبْرَاهِيْمَ وَعَلٰى اٰلِ اِبْرَاهِيْمَ اِنَّكَ حَمِيْدٌ مَجِيْدٌ﴾(بخاری و مسلم)

అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.

అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్ (బుఖారీ)

ఓ అల్లాహ్! ఇబ్రాహీం (అలైహి)పై, ఆయన ఆప్తులపై, సంబంధీకులపై నీవు ఎలా కారుణ్యం కురిపించావో అలాగే ముహమ్మద్ (సల్లం)పై, ఆయన ఆప్తులపై ఆయన సంబంధీకులపై కూడా కారుణ్యం కురిపించు. నిశ్చయంగా నీవు స్తుతింప దగినవాడవు. గొప్ప మహత్తుగలవాడవు. అల్లాహ్! ఇబ్రాహీం

(అలైహి)కు, ఆయన ఆప్తులకు, సంబంధీకులకు ఏ విధంగా శుభాలు ప్రసాదించావో అలాగే ముహమ్మద్ (సల్లం)కు, ఆయన ఆప్తులకు, ఆయన సంబంధీకులకు కూడా శుభాలు ప్రసాదించు. నిశ్చయంగా నీవు స్తుతింప దగినవాడవు, గొప్ప మహత్తు గలవాడవు. (బుఖారీ)

దైవప్రవక్త (సల్లం) దరూద్ షరీఫ్ తర్వాత సలాంకు ముందు చాలా దుఆలు అత్యధికంగా పఠిస్తూ ఉండేవారు. మూడు దుఆలు ఇక్కడ పేర్కొనబడుతున్నాయి:

﴿اَللّٰهُمَّ اِنِّىْ ظَلَمْتُ نَفْسِىْ ظُلْمًا كَثِيْرًا وَلَا يَغْفِرُ الذُّنُوْبَ اِلَّا اَنْتَ فَاغْفِرْلِىْ مَغْفِرَةً مِنْ عِنْدَكَ وَارْحَمْنِىْ اِنَّكَ اَنْتَ الْغَفُوْرُ الرَّحِيْمُ﴾

"అల్లాహుమ్మ ఇన్నీ జలమ్తు నఫ్సీ జుల్మన్ కసీరన్ వలా యగ్ఫిరు జ్జునూబ ఇల్లాఅంత ఫగ్ఫిర్లీ మగ్ఫిరతమ్ మిన్ ఇందిక వర్హమ్నీ ఇన్నక అంతల్ గఫూరుర్రహీమ్."

ఓ అల్లాహ్! నేను నా ఆత్మకు చాలా అన్యాయం చేసుకున్నాను. నీవు తప్ప పాపాలను క్షమించేవాడు మరెవడూ లేడు. నీవు నీ ప్రత్యేక క్షమతో నన్ను క్షమించు. నిశ్చయంగా నీవే అమిత క్షమాశీలివి. అత్యంత దయామయుడివి.

﴿اَللّٰهُمَّ اِنِّیْ اَعُوْذُبِکَ مِنْ عَذَابِ الْقَبْرِ وَاَعُوْذُبِکَ مِنْ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَّالِ وَاَعُوْذُبِکَ مِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ اَللّٰهُمَّ اِنِّیْ اَعُوْذُبِکَ مِنَ الْمَاْثَمِ وَالْمَغْرَمِ﴾(بخاری ومسلم)

"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ అజాబిల్ ఖబ్రి వ అవూజు బిక మిన్ ఫిత్నతిల్ మసీహిద్దజ్జాలి వ అవూజు బిక మిన్ ఫిత్నతిల్ మహ్యా వ ఫిత్నతిల్ మమాతి అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మినల్ మాసమి వల్ మగ్రమి."

ఓ అల్లాహ్! నేను నీ శరణు వేడుకుంటున్నాను-సమాధి శిక్ష నుంచి, మసీహుద్దజ్జాల్ ఉపద్రవం నుంచి, జీవన్మరణాల ఉపద్రవం నుంచి. ఓ అల్లాహ్! పాపం,రుణం నుంచి కూడా నేను నీ శరణు వేడుకుంటున్నాను. (బుఖారి,ముస్లిం)

اَللّٰهُمَّ اِنِّیْ اَعُوْذُبِکَ مِنْ عَذَابِ جَهَنَّمَ وَمِنْ عَذَابِ الْقَبْرِ وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ وَمِنْ شَرِّ فِتْنَةِ الْمَسِيْحِ الدَّجَّالِ (مسلم)

"అల్లాహుమ్మ ఇన్నీ అవూజు బిక మిన్ అజాబి జహన్నమ, వ మిన్ అజాబిల్ ఖబ్రి, వ మిన్ ఫిత్నతిల్

మహ్యా వల్ మమాతి, వ మిన్ షర్రి ఫిత్నతిల్ మసీహిద్దజ్జాలి."

ఓ అల్లాహ్! నేను నీ శరణు వేడుకుంటున్నాను- నరక శిక్ష నుంచి, సమాధి శిక్ష నుంచి, జీవన్మరణాల ఉపద్రవం నుంచి, మసీహుద్దజ్జాల్ ఉపద్రవం నుంచి.

మరిన్ని దుఆల కొరకు పెద్ద పుస్తకాలను సంప్రదించ గలరు.

పైన పేర్కొనబడిన మాసూర్ దుఆలు పఠించిన తర్వాత మెడను కుడివైపు పూర్తిగా త్రిప్పి 'అస్సలాము అలైకుమ్ వ రహ్మతుల్లాహ్' అనాలి. తర్వాత మెడను ఎడమ వైపు పూర్తిగా త్రిప్పి 'అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహ్' అని అనాలి. (అబూదావూద్)

మూడు, నాలుగు రకాతులు: మగ్రిబ్ లాంటి మూడు రకాతుల నమాజు లేక జుహ్ర్, అస్ర్, ఇషా వంటి నాలుగు రకాతుల నమాజు అయిన పక్షంలో మొదటి ఖాయిదాలో తషహ్హుద్ (అత్తహియ్యాత్) పఠించిన తర్వాత మూడో రకాతు కోసం లేచినప్పుడు చేతుల్ని నేలకు ఆనించి వాటి ఆధారంగా లేచి నించోవాలి (బుఖారి). నిటారుగా నించొని అల్లాహు అక్బర్ అని చెప్పి రఫేయదైన్ చేయాలి. రొమ్ము మీద చేతులు కట్టుకొని బిస్మిల్లాహ్ మరియు కేవలం ఫాతిహా సూరా పఠించాలి. మరే

ఇతర సూరా పఠించకూడదు. ఆ తర్వాత మొదటి రకాతులో మాదిరిగానే రుకూ, ఖౌమ, రెండు సజ్దాలు చేయాలి. రుకూలో, ఖౌమాలో, రెండు సజ్దాల్లో వాటి మధ్య జల్సాలో కూడా మొదటి రకాతులో వివరించబడిన దుఆలే పఠించాలి. మగ్‌రిబ్ నమాజు అయిన పక్షంలో మూడవ రకాత్ తర్వాత చివరి ఖాయిదాలో తషహ్హుద్, దరూద్, మస్నూన్ దుఆలు పఠించి సలాం చేసి నమాజు ముగించాలి. కాని అదే జుహ్ర్, అస్ర్, ఇషా నమాజు లయితే మూడో రకాతులోని జల్సయె ఇస్తిరాహత్ తర్వాత లేచి నించొని రొమ్ము మీద చేతులు కట్టుకొని కేవలం సూరె ఫాతిహా పఠించాలి. తర్వాత రుకూ,ఖౌమ, రెండు సజ్దాలు చేయాలి. వాటిలో కూడా ఇంతకు ముందు వివరించబడిన దుఆలే పఠించాలి. ఆ విధంగా నాల్గవ రకాతు పూర్తి చేసుకోవాలి.

రెండవ లేక చివరి ఖాయిదా తషహ్హుద్: రెండవ ఖాయిదా తషహ్హుద్‌లో కుడిపాదం నిలిపి ఉంచాలి. ఎడమ పాదాన్ని కుడికాలి పిక్క క్రింది నుంచి కుడివైపు బయటికి తీయాలి. ఎడమ పిరుదును నేలకు ఆనించి కూర్చోవాలి. ఈ విధంగా కూర్చోవటాన్ని 'తవర్రుక్' అని అంటారు (బుఖారి). చివరి తషహ్హుద్‌లో "తవర్రుక్" చేయటం ఉత్తమం.

(బుఖారి)

ఈ చివరి ఖాయిదాలో కూడా రెండు రకాతుల నమాజు

ఖాయిదాలో చదివే తషహ్హుద్, దరూద్, మస్నూన్ దుఆలు పఠించాలి. ఆ తర్వాత సలాం చేసి నమాజు ముగించాలి.

నమాజ్ అనంతరం చేసే జిక్ర్‌లు

సలాం తర్వాత జిక్ర్‌లు: సలాం చేసిన తర్వాత ఇమామ్, ముక్తదీ, ఒంటరిగా నమాజ్ చేసే వ్యక్తి ఎవరైనా ఒకసారి "అల్లాహు అక్బర్" అని బిగ్గరగా పలకాలి (బుఖారి). తర్వాత మూడుసార్లు "అస్తగ్‌ఫిరుల్లాహ్" అని చెప్పి దైవాన్ని క్షమాపణలు వేడుకోవాలి. తర్వాత ఈ దుఆలు పఠించాలి:

اَللّٰهُمَّ اَنْتَ السَّلَامُ وَمِنْكَ السَّلَامُ تَبَارَكْتَ يَا ذَاالْجَلَالِ وَالْاِكْرَام

1) " అల్లాహుమ్మ అన్‌తస్సలాము వ మిన్‌కస్సలాము తబారక్త యా జల్ జలాలి వల్ ఇక్రామ్."

ఓ అల్లాహ్! నీవు శాంతమూర్తివి. శాంతి నీ ద్వారానే ప్రాప్తమవుతుంది. ఓ మహోన్నతుడా! మహిమాన్వితుడా! నీవు శుభవంతుడవు. (ముస్లిం)

﴿رَبِّ اَعِنِّیْ عَلٰی ذِکْرِکَ وَشُکْرِکَ وَحُسْنِ عِبَادَتِکَ﴾(احمد،ابو داؤد)

2) "రబ్బి అయిన్నీ అలా జిక్రిక షుక్రిక వ హుస్ని ఇబాదతిక"

ప్రభూ! నిన్ను ధ్యానించే, నీకు కృతజ్ఞతలు తెలుపుకునే, అత్యుత్తమ రీతిలో నిన్ను ఆరాధించేందుకు నాకు సహాయపడు. (నసాయి,అబూదావూద్)

﴿لَا اِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْکَ لَهٗ لَهُ الْمُلْکُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ، اَللّٰهُمَّ لَا مَانِعَ لِمَا اَعْطَيْتَ وَلَا مُعْطِيَ لِمَا مَنَعْتَ وَلَا يَنْفَعُ ذَاالْجَدِّ مِنْکَ الْجَدُّ﴾(بخاری ،مسلم)

3) "లా యిలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీక లహూ లహుల్ ముల్కు వలహుల్ హమ్దు వహువ అలా కుల్లి షైయిన్ ఖదీర్. అల్లాహుమ్మ లా మానిఅ లిమా ఆతైత వలా మూతియ లిమా మనాత వలా యన్‌ఫవు జల్ జద్ధి మిన్‌కల్ జద్దు."

అల్లాహ్ తప్ప వేరొక ఆరాధ్యుడు లేడు. ఆయన ఒక్కడే. ఆయనకు భాగస్వాములెవరూ లేరు. విశ్వసార్వ భౌమాధికారం ఆయనదే. స్తోత్రాలన్నీ ఆయనకే చెల్లుతాయి. ఆయన ప్రతి వస్తువు మీద అధికారం కల్గిఉన్నాడు. అల్లాహ్! నీవు ఇవ్వదలచుకున్న దాన్ని ఎవరూ ఆపలేరు. నీవు ప్రసాదించని దాన్ని మరెవరూ ప్రసాదించలేరు. ధనవంతుని

ధనం అతన్ని నీ శిక్ష నుండి కాపాడజాలదు. (బుఖారీ-ముస్లిం)

గమనిక: తస్బీహ్, తహ్‌మీద్, తక్బీర్ మొదలగు వాటిని కుడిచేతి వ్రేళ్ళతో లెక్క పెట్టాలి (అబూదావూద్). సాధారణంగా తస్బీహ్‌ల కోసం ఉపయోగించే మాలలు సున్నత్ విధానానికి విరుద్ధమైనవి. కనుక వీటికి దూరంగా ఉండాలి.

4) దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ప్రతి నమాజు తర్వాత 33 సార్లు సుబ్‌హానల్లాహ్, 33సార్లు అల్‌హమ్దు లిల్లాహ్, 33సార్లు అల్లాహు అక్బర్, ఆ తరువాత ఒకసారి లాఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరిక లహూ..... ఎవరయితే పఠిస్తారో వారి పాపాలు సముద్రపు నురుగుకు సమానంగా ఉన్నాసరే అల్లాహ్ వాటన్నింటిని క్షమిస్తాడు. (ముస్లిం)

5) ఆయతుల్ కుర్సీ చదవాలి. ఎందుకంటే ప్రతి నమాజు తర్వాత ఆయతుల్ కుర్సీ పఠించేవాణ్ణి మృత్యువు తప్ప మరేదీ స్వర్గంలోకి ప్రవేశించకుండా అడ్డుకోజాలదని హదీసుల్లో చెప్పబడింది. (నసాయి)

ఆయతుల్ కుర్సీ آية الكرسى

اَللّٰهُ لَااِلٰهَ اِلَّا هُوَ الْحَیُّ الْقَیُّوْمُ لَا تَاْ خُذُهٗ سِنَةٌ وَّلَا نَوْمٌ لَهٗ مَا فِیْ السَّمٰوٰتِ وَمَا فِیْ الْاَرْضِ مَنْ ذَا الَّذِیْ یَشْفَعُ عِنْدَهٗ اِلَّا بِاِذْنِهٖ یَعْلَمُ مَا بَیْنَ اَیْدِیْهِمْ وَمَا خَلْفَهُمْ وَلَا یُحِیْطُوْنَ بِشَیْءٍ مِنْ عِلْمِهٖ اِلَّا بِمَا شَاءَ وَسِعَ کُرْسِیُّهُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَلَا یَئُوْدُهٗ حِفْظُهُمَا وَهُوَ الْعَلِیُّ الْعَظِیْمُ﴾ (سورۃالبقرہ : ۲۵۵)

"అల్లాహు లా ఇలాహ ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూమ్ లా తాఖుజుహూ సినతున్ వలా నౌమ్. లహూ మాఫిస్సమావాతి వమా ఫిల్ అర్జి. మన్‌జల్లజీ యష్‌ఫవు ఇందహూ ఇల్లా బియిజ్‌నిహీ. యాలము మా బైన ఐదీహిమ్ వమా ఖల్‌ఫహుమ్. వలా యుహీతూన బిషైయిమ్ మిన్ ఇల్మిహీ ఇల్లా బిమాషాఅ. వసిఅ కుర్సియ్యు హస్సమా వాతి వల్ అర్జి వలా యఊదుహూ హిఫ్‌జుహుమా. వహువల్ అలియ్యుల్ అజీమ్."

అల్లాహ్-ఆయన తప్ప వేరొక ఆరాధ్య దేవుడు ఎవ్వడూ లేడు. సకల చరాచర సృష్టికి మూలాధారం అయిన ఆయన సజీవుడు, నిత్యుడు, అనంతుడు. ఆయన నిదురపోడు,

ఆయనకు కునుకు కూడా రాదు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనదే. ఆయన సమ్ముఖంలో ఆయన అనుజ్ఞ లేకుండా సిఫారసు చేయగలవాడెవ్వడు? ప్రజల ముందు ఉన్న దానినీ ఆయన ఎరుగును. వారికి గుప్తంగా ఉన్నదీ ఆయనకు తెలుసు. ఆయన స్వయంగా తెలియజెయ్యాలని అభిలషిస్తే తప్ప ఆయనకున్న జ్ఞాన విశేషాలలోని ఏ విషయమూ వారి (ప్రజల) గ్రహణ పరిధిలోకి రాదు. ఆయన రాజ్యాధికారం ఆకాశాలనూ, భూమినీ పరివేష్టించి ఉన్నది. వాటి సంరక్షణ ఆయనకు ఎంత మాత్రం అలసట కలిగించదు. ఆయన మాత్రమే సర్వాధికుడు, సర్వోత్తముడూను.

(ఖుర్‌ఆన్ 2 : 255)

ఈ కొన్ని జిక్రులే కాకుండా ఫర్జ్ నమాజుల తర్వాత చదువబడే ఇంకా చాలా జిక్రులు హదీసుల ద్వారా నిరూపితమయి ఉన్నాయి.

గమనిక: ఫర్జ్ నమాజ్ తర్వాత సామూహికంగా నయినా, వ్యక్తిగతంగా నయినా తప్పనిసరిగా చేతులెత్తి దుఆ చేయాలన్న దానికి హదీసు ద్వారా రుజువు లభించదు.

ప్రతి నమాజ్ తర్వాత సామూహికంగా దుఆ చేయటం ధర్మంలో ఓ కొత్త పోకడ. దీనికి దూరంగా ఉండాలి. వివరాల కోసం సాలిహ్ ఫౌజాన్ గారి 'బిద్‌అత్' పుస్తకం 31వ పేజీ చూడండి.

సహూ సజ్దా

నమాజులో దేనిగురించయినా సందేహం కలిగితే ముందు దాన్ని గుర్తుతెచ్చుకోవటానికి ప్రయత్నించాలి. నమ్మకం ఎటువైపు మొగ్గుతుందో దాని ప్రకారము మిగతా నమాజును పూర్తి చేసుకుని, సహూ సజ్దా చేసుకోవాలి. దేని మీదా నమ్మకం కుదరకపోతే తక్కువ సంఖ్య మీద నమ్మకంతో మిగతా నమాజును పూర్తిచేసుకొని సహూ సజ్దా చేసుకోవాలి.

చేయవలసిన రకాతుల కంటే ఎక్కువ రకాతులు చేసినా కూడా నమాజ్ ముగించే ముందు అదనంగా రెండు సజ్దాలు చేసి సలాం చేయాలి (ముస్లిం). సలాం చేసిన తర్వాత నమాజులో ఒకటి లేక రెండు రకాతులు తగ్గాయని అనుమాన మొస్తే మరిచిపోయిన రకాతు లేక రకాతులను పూర్తిచేసి ఆ తర్వాత సహూ సజ్దా చేయాలి. ఒకవేళ ఎక్కువ రకాతులు చేసినట్లయితే కేవలం ఖిబ్లా వైపు తిరిగి సహూ సజ్దా చేసి సలాం త్రిప్పి నమాజు ముగించాలి (బుఖారి, ముస్లిం, అబూదావూద్). ఒకవేళ మొదటి ఖాయిదాలో తషహ్హుద్ మరిచిపోయినా కూడా సహూ సజ్దా చేస్తే సరిపోతుంది. (బుఖారి)

తహజ్జుద్, ఖియాముల్లైల్ లేక తరావీహ్

తహజ్జుద్, ఖియాముల్లైల్, తరావీహ్ ఈ మూడూ ఒకే నమాజుకు గల మూడు పేర్లు. ఇషా తర్వాత నుంచి ఉషోదయానికి ముందు వరకు ఎప్పుడైనా ఈ నమాజు చేసుకోవచ్చు. కాని తరావీహ్ లేక తహజ్జుద్ నమాజును రాత్రి చివరి భాగంలో చేయటం ఉత్తమం.

దైవప్రవక్త(సల్లం) తరావీహ్ నమాజు విత్ర్‌తో కలిపి పదకొండు రకాతుల కంటే ఎక్కువ చేసినట్లు ఆధారాలు లేవు. విశ్వాసుల నాయకులు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) కూడా తరావీహ్ నమాజు విత్ర్‌తో కలిపి మొత్తం పదకొండు రకాతులు మాత్రమే చేశారని ఆధారాలున్నాయి. (బుఖారి-ముస్లిం, ముఅత్తా ఇమామ్ మాలిక్)

దైవప్రవక్త(సల్లం) రమజాన్ మాసపు చివరి దశకంలో మూడు రాత్రుల్లో అనగా 23, 25, 27వ తేదీ రాత్రుల్లో మస్జిదులో ఖియాముల్లైల్ చేశారు. ఆ కాలంలో ఆయన ఏతెకాఫ్‌లో ఉన్నారు. ఆయన సహచరులు కూడా ఆయనతో పాటు చేరి తహజ్జుద్ లేక తరావీహ్ నమాజు చేశారు (అబూదావూద్, తిర్మిజీ, నసాయి). దైవప్రవక్త(సల్లం) ఎనిమిది

రకాతులు తరావీహ్, 3 రకాతులు విత్ర్ మొత్తం కలిపి పదకొండు రకాతులు నమాజు చేయించారు.

(ఇబ్నె ఖుజైమా, ఇబ్నె హిబ్బాన్)

హజ్రత్ సాయిబ్ బిన్ యజీద్ (రజి) కథనం: హజ్రత్ ఉమర్ (రజి) ప్రజలకు పదకొండు రకాతుల తరావీహ్ (ఖియామె రమజాన్) చేయంచమని ఉబై బిన్ కాబ్ మరియు తమీమ్ దారి (రజి) లను ఆదేశించారు.

(ముఅత్తా ఇమామ్ మాలిక్)

రాత్రిపూట నమాజును (అది తరావీహ్ అయినా తహజ్జుద్ అయినా) రెండేసి రకాతుల చొప్పున (ఒకే సలాంతో) చేయటం ఉత్తమం. (బుఖారీ, ముస్లిం, అబూదావూద్, తిర్మిజీ)

గమనిక: తరావీహ్ తర్వాత విత్ర్ నమాజ్ చేయాలి. విత్ర్ అన్నింటి కంటే చివర్లో చేయవలసిన నమాజు.

ఆధునిక హదీసువేత్త అల్లామ నాసిరుద్దీన్ అల్ బాని(రహ్మాలై)గారి పరిశోధనల ఫలితం కూడా తరావీహ్ నమాజు ఎనిమిది రకాతులు చేయటమే సున్నత్ అని చెబుతోంది. కనుక దైవప్రవక్త (సల్లం) గారి సున్నతును ఆచరించి తమల్ని తాము

కౌసర్ యజమాని శుభహస్తాలతో కౌసర్ జలం త్రాగేందుకు అర్హులుగా చేసుకోవాలి.

విత్ర్ నమాజు గురించి...

విత్ర్ రాత్రిపూట అన్నింటికంటే చివర్లో చేయబడే నమాజు. దైవప్రవక్త (సల్లం) సాధారణంగా ఈ నమాజును తహజ్జుద్ నమాజు తర్వాత రాత్రి చివరివేళలో చేసేవారు. అయితే తన అనుచర సమాజ సౌలభ్యం కోసం ఆయన విత్ర్ నమాజును ఇషా తర్వాతే చేయటానికి అనుమతినిచ్చారు.

(అహ్మద్, తిర్మిజీ, ముస్లిం, ఇబ్నెమాజా)

విత్ర్ నమాజ్ చేసే పద్ధతి: 1) మూడు రకాతుల విత్ర్ నమాజ్ చేసే అత్యంత శ్రేష్ఠమైన పద్ధతి ఏమిటంటే- రెండు రకాతుల తర్వాత సలాం చేసి నమాజు ముగించాలి. తర్వాత ఒక రకాతు వేరుగా చేసుకోవాలి (బుఖారి, ముస్లిం). మూడు రకాతులు ఒక సలాంతో కూడా చేయవచ్చు. కాని అలాంటప్పుడు రెండు రకాతుల తర్వాత తషహ్హుద్‌లో కూర్చోరాదు (మూడో రకాతు చివర్లోనే తషహ్హుద్ చేయాలి). (బైహఖీ)

2) విత్ర్ నమాజు ఐదు రకాతులు చేయదలచుకుంటే ఐదవ, అనగా చివరి రకాత్ తర్వాతనే తషహ్హుద్ కోసం కూర్చోవాలి. అందులో అత్తహియ్యాత్, దరూద్, దుఆయె మాసూరా పఠించి సలాం చేసి నమాజు ముగించాలి. (ముస్లిం)

3) విత్ర్ నమాజు ఒక రకాతు చేయటం కూడా మస్నూన్ పద్ధతే. అనగా తహజ్జుద్ లేక తరావీహ్ నమాజు 8 రకాతులు చేసి ఒక రకాతుతో మొత్తం నమాజును విత్ర్ (బేసి) చేసుకోవచ్చు. (బుఖారి, ముస్లిం)

విత్ర్ నమాజు ఒకటి, మూడు, ఐదు రకాతుల వరకు చేసుకోవచ్చు. ఎవరు ఎన్ని రకాతులు చేయదలచుకుంటే అన్ని రకాతులు చేసుకోవచ్చు. (అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా)

విత్ర్ నమాజులోని చివరి రకాత్‌లో రుకూకు ముందు (ఖిరాత్ తర్వాతే) ఖునూత్ దుఆ చేయటం దైవప్రవక్త (సల్లం) గారి (హదీసుల) ద్వారా రుజువయింది (నసాయి). (అయితే ఖునూతె నాజిలాలో మాత్రం రుకూ తర్వాతనే చేయటం ఉత్తమం.)

మూడు రకాతుల విత్ర్ నమాజులోని మొదటి రకాతులో సూరె ఆలా, రెండవ రకాతులో సూరె కాఫిరూన్, మూడవ రకాతులో సూరె ఇఖ్‌లాస్ పఠించటం మస్నూన్ పద్ధతి. (నసాయి-1606)

ఖునూతె విత్ర్ గురించి....

హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) విత్ర్ నమాజు మూడు రకాతులు చేసేవారు. దుఆయె

ఖునూత్ రుకూ కంటే ముందు పఠించేవారు. (నసాయి, ఇబ్నెమాజా)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ మరియు దైవప్రవక్త సహచరులు ఖునూతె విత్ర్ రుకూ కంటే ముందు పఠించేవారు. (ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబా)

విత్ర్‌లో రుకూ తర్వాత ఖునూత్ చదవాలని చెప్పే ఉల్లేఖనాలన్నీ బలహీనమైనవే. ఇకపోతే ప్రామాణికమైన హదీసుల్లో దైవప్రవక్త (సల్లం) రుకూ తర్వాత చదివిన ఖునూత్, విత్ర్ నమాజుకు సంబంధించిన ఖునూతా లేక ఖునూతె నాజిలానా అన్న విషయంలో స్పష్టత లేదు. కనుక సరైన, శ్రేష్ఠమైన పద్ధతి ఏమిటంటే విత్ర్‌లో దుఆయె ఖునూత్ రుకూ కంటే ముందే పఠించాలి.

ఖునూతె విత్ర్: హజ్రత్ హసన్ బిన్ అలీ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం) నాకు ఖునూతె విత్ర్‌లో రుకూ కంటే ముందు పఠించటానికి ఈ వాక్యాలు నేర్పించారు:

ఖునూత్ దుఆ

اَللّٰهُمَّ اهْدِنِيْ فِيْمَنْ هَدَيْتَ وَعَافِنِيْ فِيْمَنْ عَافَيْتَ وَتَوَلَّنِيْ فِيْمَنْ تَوَلَّيْتَ وَبَارِكْ لِيْ فِيْمَا اَعْطَيْتَ وَقِنِيْ شَرَّ مَا قَضَيْتَ فَاِنَّكَ تَقْضِيْ وَلَا يُقْضٰى

عَلَيْكَ اِنَّهُ لَا يَذِلُّ مَنْ وَّالَيْتَ وَلَا يَعِزُّ مَنْ عَادَيْتَ تَبَارَكْتَ رَبَّنَاوَتَعَالَيْتَ

وَصَلَّى اللّٰهُ عَلَى النَّبِيِّ ﷺ(سنن اربعة وصلوٰة الرسول مخرج اردو)

అల్లాహుమ్మహ్‌దినీ ఫీమన్ హదైత్ వ ఆఫినీ ఫీమన్ ఆఫైత్ వ తవల్లనీ ఫీమన్ తవల్లైత్ వ బారిక్‌లీ ఫీమా ఆతైత్ వఖినీ షర్రమా ఖజైత్ ఫన్నక తఖ్‌జీ వలా యుఖ్‌జా అలైక్. ఇన్నహూ లాయజిల్లు మంవ్వాలైత్ వలా యయిజ్జు మన్ ఆదైత్ తబారక్త రబ్బనా వ తఆలైత్ (నసాయి) వసల్లల్లాహు అలన్నబీ.

(అల్లాహ్! నాకు సన్మార్గాన్ని చూపించు, సన్మార్గంపై నడిచిన వారిలో చేర్చు. నాకు క్షేమాన్ని ప్రసాదించు. నీవు క్షేమం ప్రసాదించిన వారిలో నన్ను కూడా చేర్చు. నన్ను నీ మిత్రునిగా చేసుకొని నీ మిత్రవర్గంలో చేర్చు. నీవు అనుగ్రహించిన వరాలలో శుభాన్ని ప్రసాదించు. నీవు నిర్ణయించిన కీడు నుండి నన్ను కాపాడు. నిర్ణయం గైకొనేవాడివి నీవే. నీకు వ్యతిరేకంగా నిర్ణయం గైకొనటం జరగదు. నీవు నీ మిత్రునిగా చేసుకున్నవాడు ఇక ఎన్నటికీ అవమానం పాలుకాడు. నీవు ద్వేషించినవాడు ఎన్నటికీ గౌరవం పొందడు. మా ప్రభూ! నీవు శుభవంతుడవు. మహోన్నతుడవు. దైవప్రవక్త మీద దేవుని కరుణాకటాక్షాలు కురియుగాక!

సూచనలు: 1) ఖునూతె విత్ర్ చేతులు ఎత్తి పఠించటానికి సంబంధించి దైవప్రవక్త ప్రవచనం ఏదీ లేదు. అయితే ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబా గ్రంథంలో కొన్ని ఉల్లేఖనాలు (ఆసార్) ఉన్నాయి. కనుక వీటన్నింటి దృష్ట్యా చేతులు ఎత్తి అయినా లేక దించి అయినా రెండు విధాలుగానూ ఖునూతె విత్ర్ చదవటం సరైనదే.

2) (తబారక్‌త రబ్బనా వ తఆలైత్) తర్వాత పుస్తకాల్లో 'నస్తగ్‌ఫిరుక వనతూబు ఇలైక్' వాక్యాలు రాసి ఉంటాయి. కాని ఈ వాక్యాలు దైవప్రవక్త గారి హదీసుల ద్వారా నిరూపితమైనవి కావు. పైగా ఇవి కొందరు పండితులు తమ తరపున చేర్చినవి. కనుక ఏ విధంగా చూసినా ఇవి త్రోసిపుచ్చదగినవే.

3) చివర్లో 'సల్లల్లాహు అలన్నబీ' అనటం సహీహ్ ఇబ్నె ఖుజైమా (1100వ హదీసులో) ఉబై బిన్ కాబ్ (రజి) ద్వారా నిరూపితమయింది. హజ్రత్ ఉమర్ (రజి) గారి ఖిలాఫత్ కాలంలో ఆయన రమజాన్ మాసంలో రాత్రి పూట నమాజ్ చేయించేవారు. ఖునూత్‌లో ఆయన దైవప్రవక్త (సల్లం) కొరకు దరూద్ పఠించేవారు. అలాగే హజ్రత్ ముఆజ్ (రజి)ద్వారా కూడా ఇలాంటి ఆధారాలు ఉన్నాయి. కనుక "సల్లల్లాహు అలన్నబీ" అని అనవచ్చు.

విత్ర్ నమాజు సలాం చేసిన తర్వాత మూడుసార్లు 'సుబ్హానల్ మలికిల్ ఖుద్దూస్' అని అనటం మస్నూన్ విధానం. మూడోసారి పదాలను సాగదీసి పఠించాలి. (నసాయి-1607)

ఖునూతె నాజిలా

యుద్ధం, ఆపద, శత్రువుల ఆధిక్యత మొదలగు విపత్కర సమయాల్లో దుఆయె ఖునూత్ పఠించాలి. దీన్నే "ఖునూతె నాజిలా"అని అంటారు. (ప్రస్తుత కాలంలో ముస్లింలు, ముస్లిం దేశాలు యుద్ధ పరిస్థితులకు, భయాందోళనలకు గురై ఉన్నారు. ఆఫ్ఘనిస్తాన్, ఇరాఖ్, పాలస్తీనా, చెచైనియా, కాశ్మీరు పరిస్థితులు మన ముందు ఉన్నాయి. సంఘ విద్రోహశక్తులు ఎప్పుడు కల్లోలాన్ని సృష్టించి మన ధనప్రాణాలను, ప్రశాంతతను హరించి వీరంగం సృష్టిస్తాయోనని భయం భయంతో బతుకులు వెళ్ళదీయవలసి వస్తోంది. గుజ్రాత్ ఘోరకలి వాస్తవాలు ఇంకా మన ఆలోచనల నుంచి తొలగి పోలేదు. శాంతికి సంరక్షకులైనవారే లూటీలు, హత్యలు చేయటం మొదలు పెడితే ఇక అల్లాహ్ తప్ప మమ్మల్ని మరెవరు రక్షించగలరు? అల్లాహ్ ముస్లింలను, ముస్లిం దేశాలను శాంతిదాయక వాతావరణంలో ఉంచుగాక!(ఆమీన్). ఇలాంటి పరిస్థితులు ఆసన్నం కాకూడదని కోరుకుందాం, అయినప్పటికీ ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు ఖునూతె

నాజిలా తప్ప మనకు మరో ప్రభావవంతమైన మార్గం లేదు.

విశ్వాసుల నాయకులు హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) ఫజ్ర్ నమాజులో (రుకూ తర్వాత) ఖునూత్ చేసేవారు. అందులో ఈ దుఆ చేసేవారు.

﴿اَللّٰهُمَّ اغْفِرْلَنَا وَلِلْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنَاتِ وَالْمُسْلِمِيْنَ وَالْمُسْلِمَاتِ وَاَلِّفْ بَيْنَ قُلُوْبِهِمْ وَاَصْلِحْ ذَاتَ بَيْنِهِمْ وَانْصُرْهُمْ عَلٰى عَدُوِّكَ وَعَدُوِّهِمْ اَللّٰهُمَّ الْعَنِ الْكَفَرَةَ الَّذِيْنَ يَصُدُّوْنَ عَنْ سَبِيْلِكَ وَيُكَذِّبُوْنَ رُسُلَكَ وَيُقَاتِلُوْنَ اَوْلِيَائَكَ اَللّٰهُمَّ خَالِفْ بَيْنَ كَلِمَتِهِمْ وَزَلْزِلْ اَقْدَامَهُمْ وَاَنْزِلْ بِهِمْ بَاْسَكَ الَّذِىْ لَا تَرُدُّهٗ عَنِ الْقَوْمِ الْمُجْرِمِيْنَ﴾(بيهقى)

అల్లాహుమ్మగ్ఫిర్లనా వలిల్ మూమినీన వల్ మూమినాత్ వల్ముస్లిమీన వల్ ముస్లిమాత్ వ అల్లిఫ్ బైన ఖులూబిహిమ్, వ అస్లిహ్ జాత బైనిహిమ్ వన్సుర్హుమ్ అలా అదువ్వికి వ అదువ్విహిమ్ అల్లాహుమ్మల్అన్ కఫరత అహ్లల్ కితాబిల్లజీన యసుద్దూన అన్ సబీలిక్. వ యుకజ్జిబూన రుసులక వ యుఖాతి లూన బెలియాఅక్. అల్లాహుమ్మ ఖాలిఫ్ బైన కలిమతిహిమ్ వజల్జిల్ అఖ్దామహుమ్ వ అన్జిల్ బిహిమ్ బాసకల్లజీ లా తరుద్దుహూ అనిల్ ఖౌమిల్ ముజ్రిమీన్.

ఓ అల్లాహ్! మమ్మల్ని, విశ్వాసులైన స్త్రీ పురుషుల్ని, ముస్లింలైన స్త్రీ పురుషులందరినీ క్షమించు. వారి హృదయాల్లో పరస్పర అభిమానాన్ని జనింపజేయి. వారి పరస్పర సంబంధాలను చక్కదిద్దు. నీకూ, వారికి ఉమ్మడి శత్రువులైన వారికి వ్యతిరేకంగా వారికి సహాయపడు. ఓ అల్లాహ్! అవిశ్వాసుల్ని నీ కారుణ్య ఛాయల నుండి దూరం చేయి. వారు (ప్రజల్ని) నీ మార్గం నుంచి నిరోధిస్తున్నారు. నీ ప్రవక్తలను ధిక్కరిస్తున్నారు. నీ మిత్రులతో యుద్ధం చేస్తున్నారు. ఓ అల్లాహ్! వారి మధ్య విభేదాలు సృష్టించు. వారి పాదాలు వణికేలా చేయి. నీవు నేరజాతి నుంచి తప్పించని శిక్షను వారి మీద అవతరింపజేయి. (బైహఖీ 2-210,211) బైహఖీ ఈ హదీసును దృఢమైనదిగా పరిగణించారు.

దైవప్రవక్త(సల్లం) ఎవరినయినా శపించదలిస్తే లేక ఎవరి మేలు కోసమైనా ప్రార్థించదలిస్తే చివరి రకాతులోని రుకూ తర్వాత (సమిఅల్లాహు లిమన్ హమిదహ్, రబ్బనా వ లకల్‌హమ్ద్ అన్న తర్వాత)బిగ్గరగా దుఆ చేసేవారు. (బుఖారీ, బాబుత్తఫ్సీర్, 4559, 4560 హదీసులు. ముస్లింలోని బాబుల్ ఖునూత్ 675వ హదీసు).

ఆ సమయంలో ఆయన తన చేతులెత్తి ప్రార్థించేవారు. (అహ్మద్2, 255 ముస్నద్ సిరాజ్, ఈ హదీసు బుఖారీ ముస్లింల నియమాలకు అనుగుణంగా దృఢమైనది.)

ఇమామ్ అహ్మద్ మరియు ఇస్‌హాఖ్‌ల అభిమతం కూడా ఖునూతె నాజిలా కోసం చేతులు ఎత్తటమే. అయితే దుఆ తర్వాత చేతులను ముఖం మీద స్పృశించటానికి సంబంధించి దృఢమైన హదీసు ఏదీ లేదు. కనుక ఇలా చేయటం బిద్‌అత్. నమాజు బయట కూడా ఇలా చేయటానికి ఆధారాలు లేవు. చేతులను ముఖానికి స్పృశించటానికి సంబంధించిన ఉల్లేఖనాలన్నీ బలహీనమైనవే.

(అల్లామా నాసిరుద్దీన్ అల్‌బానీ- రహ్మాలై)

దైవప్రవక్త(సల్లం) ఒక నెలవరకూ ఐదు పూటల నమాజుల్లోనూ రుకూ తర్వాత ఖునూతె నాజిలా పఠించారు. ఆ సమయంలో ఆయన వెనుక ఉండే సహచరులు ఆమీన్ అని పలుకుతూ ఉండేవారు.(అబూదావూద్, అబ్‌వాబుల్ విత్ర్, 1443వ హదీసు) హాకిమ్, హాఫిజ్ జహబీ మరియు ఇమామ్ ఇబ్నె ఖుజైమాలు దీనిని దృఢమైనదిగా ఖరారు చేశారు.

ప్రయాణంలో ఖస్ర్ నమాజు

ప్రయాణంలో ఉన్నప్పుడు జుహ్ర్,అస్ర్,ఇషా నమాజుల్లోని నాలుగు రకాతులను రెండేసి రకాతులు మాత్రమే చేస్తారు. ఈ విధంగా తగ్గించి నమాజ్ చేయటాన్ని "ఖస్ర్" అంటారు. ఫజ్ర్ మరియు మగ్రిబ్ నమాజులకు ఖస్ర్ లేదు.

ప్రయాణంలో ఫజ్ర్ పూట రెండు రకాతుల సున్నత్ (ముఅక్కదా) మరియు ఇషాపూట విత్ర్ నమాజు తప్పకుండా చేయాలి. ఇవి తప్ప ప్రయాణంలో ఇతర సున్నతులు, నఫిళ్లు ఏమీ లేవు.

ఇమామ్ ప్రయాణీకుడై ఉండి ముక్తదీ స్థానికుడైన పక్షంలో ఇమామ్ సలాం చేసి నమాజ్ ముగించిన తర్వాత ముక్తదీలు లేచి మిగతా రకాతులు పూర్తి చేసుకోవాలి(అహ్మద్). ప్రయాణీకుడైన ముక్తదీ స్థానికుడైన ఇమామ్ వెనుక మొత్తం నమాజు (నాలుగు రకాతులు) చేసుకోవాలి.

సుదీర్ఘ ప్రయాణం కొరకు నగరం నుంచి బయలు దేరగానే "ఖస్ర్" చేయటం మొదలు పెట్టవచ్చు(మాలిక్). ప్రయాణానికి ఖచ్చితమైన దూరం నిర్ణయించబడిలేదు. దైవప్రవక్త (సల్లం) తొమ్మిది మైళ్ల ప్రయాణం చేసినప్పుడు నమాజు ఖస్ర్ చేసేవారు. (అహ్మద్, ముస్లిం, అబూదావూద్)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ మరియు అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి)లు 48 మైళ్లు ప్రయాణించినప్పుడు ఖస్ర్ చేసేవారు మరియు ఉపవాసం కూడా వదలి పెట్టేవారు (ఫత్‌హుల్ బారి). ప్రయాణానికి ఖచ్చితమైన కాలం కూడా నిర్ణయించబడ లేదు. ప్రయాణంలో రెండు నమాజులను (ఉదా: జుహ్ర్-అస్ర్, మగ్రిబ్-ఇషాలను) కలిపి చేసుకోవచ్చు.

(బుఖారీ-ముస్లిం)

జుమా నమాజు గురించి

1) జుమారోజు గుస్ల్ చేయటం, పరిశుభ్రమైన బట్టలు తొడుక్కోవటం, సుగంధ ద్రవ్యాలు పూసుకోవటం సున్నత్. (అహ్మద్, నసాయి1310)

2) జుమా రోజు దైవప్రవక్త(సల్లం) కొరకు అత్యధికంగా దరూద్ పఠిస్తూ ఉండాలని ఆదేశించబడింది. (అబూదావూద్, నసాయి)

3) జుమా నమాజుకు ముందు రెండు రకాతుల తహియ్యతుల్ మస్జిద్ నమాజ్ చేయటం విధి. (ముస్లిం)

4) జుమా నమాజుకు ముందు ఖుత్బా ఇవ్వటం తప్పనిసరి. (అబూదావూద్)

5) జుమా ఖుత్బా మొదలైన తర్వాత వచ్చేవారు ఖుత్బా జరుగుతున్నప్పుడు అయినా సంక్షిప్తంగా రెండు రకాతుల తహియ్యతుల్ మస్జిద్ నమాజ్ చేసిన తర్వాతే కూర్చోవాలి.

6) జుమా ప్రసంగం జరుగుతున్నప్పుడు చేతులు ముంగాళ్ళకు కట్టుకొని కూర్చోరాదు.
(అబూదావూద్, తిర్మిజీ)

7) అత్యంత శ్రద్ధాసక్తులతో ఖుత్బా వినాలి. ఖుత్బా సమయంలో మాటలు మాట్లాడకూడదు. (ముస్లిం)

8) జుహ్ర్ వేళే జుమానమాజుకు వేళ (బుఖారి). జుమా రోజు సూర్యుడు నెత్తి మీద రావటానికి ముందు, నెత్తిమీద ఉన్నప్పుడు, నెత్తి నుంచి వాలిన తర్వాత, అన్ని వేళల్లోనూ నమాజ్ చేయవచ్చు.
(అబూదావూద్, నసాయి-317, బుఖారి)

9) గ్రామాలు, నగరాలు, అన్నిచోట్ల జుమా నమాజు విధి అవుతుంది. (అబూదావూద్, బుఖారి, అహ్మద్, తిర్మిజీ, దారె ఖుత్ని)

10) జుమా నమాజు వారంలో జరిగే చిన్నచిన్న తప్పుల న్నింటికి పరిహారం అవుతుంది. (ముస్లిం)

11) జుమా నమాజు రెండు రకాతులు. ఈ నమాజును బానిసలు, స్త్రీలు, పిల్లలు, ప్రయాణీకులు తప్ప ప్రతి ముస్లిం విధిగా చేయాలి. (అబూదావూద్)

12) షరీఅత్ సమ్మతించే కారణమేదీ లేకుండా మూడు జుమా నమాజులు వదలిపెట్టిన వ్యక్తి హృదయం మీద అల్లాహ్ ముద్ర వేసేస్తాడు.
(అబూదావూద్, తిర్మిజీ, నసాయి)

13) జుమా తర్వాత సున్నతులు మస్జిద్‌లో చేయదలచుకుంటే రెండు రకాతులు చేయాలి. (అహ్మద్, ముస్లిం)

14) ఖతీబు (ఉపన్యాసకుడు) శ్రోతలకు వారి మాతృ భాషలోనే హితబోధ చేయవచ్చు. (అబూదావూద్)

15) ఒకవేళ జుమా రోజు పండగ వస్తే, జుమా మరియు పండుగ నమాజులు రెండూ చేయాలి. ఒకవేళ పండుగ నమాజు తర్వాత గ్రామస్తులు జుమాకు బదులు జుహ్ర్ నమాజు చేసుకున్నా సరిపోతుంది.
(అబూదావూద్, ఇబ్నెమాజా)

16) ఇమాము మొదటి రకాతులో సూరె ఫాతిహాతో పాటు సూరె ఆలా రెండవ రకాతులో సూరె గాషియహ్ లేక మొదటి రకాతులో సూరె జుమా మరియు రెండవ రకాతులో సూరె మునాఫిఖూన్ పఠించటం మస్నూన్ విధానం. (ముస్లిం)

పండుగ నమాజుల గురించి...

1) ఫిత్ర్ మరియు అజ్హా పండుగల నమాజు రెండు రకాతులు. అవి సున్నతె ముఅక్కద. (బుఖారి, ముస్లిం)

2) పండుగల నమాజు ఉదయంపూట సూర్యాస్తమయం తర్వాత చేయటం ఉత్తమం. (అబూదావూద్)

3) పండుగ నమాజు విశాల మైదానంలో చేయటం సున్నత్.

పండుగ నమాజు కోసం స్త్రీలను కూడా ఈద్గాహ్‌కు తీసుకొని వెళ్ళాలి. (బుఖారి, ముస్లిం)

4) పండుగ నమాజుకొరకు అజాన్ ఇఖామత్‌లు చెప్పబడవు. (ముస్లిం, అబూదావూద్)

5) పండుగ నమాజు పన్నెండు అదనపు తక్బీర్లతో చేయటం మస్నూన్ పద్ధతి. మొదటి రకాత్‌లో ఖిరాత్‌కు ముందు ఏడు తక్బీర్లు, రెండవ రకాతులో ఖిరాత్‌కు ముందు ఐదు తక్బీర్లు పలకాలి. (తిర్మిజీ, ఇబ్నెమాజా)

6) పండుగ నాడు ముందు నమాజు ఆ తర్వాత ఖుత్బా ఇవ్వటం మస్నూన్. (బుఖారి, ముస్లిం)

7) ఫిత్ర్ పండుగ నాడు ఈద్గాహ్‌కు వెళ్ళే ముందు ఏదయినా (ఖర్జూరం మొదలగున్నవి) తిని వెళ్ళటం మస్నూన్. అజ్‌హా పండుగ నాడు ఈద్గాహ్ నుంచి తిరిగివచ్చి జంతువుని ఖుర్బానీ ఇచ్చి దాని మాంసం తినటం సున్నత్. (తిర్మిజి, ఇబ్నెమాజా, అహ్మద్)

8) ఈద్గాహ్‌కు వెళ్ళేటప్పుడు ఒకదారి గుండా వెళ్ళి, వచ్చేటప్పుడు మరో దారి గుండా రావాలి. వెళ్తూ, వస్తూ, దారిలో తక్బీర్లు పఠిస్తూ ఉండటం సున్నత్. (బుఖారి)

ఇమామ్ ఖుర్ఆన్ పారాయణం బిగ్గరగా చేస్తాడు. మొదటి రకాత్‌లో సూరె ఆలా, రెండవ రకాత్‌లో సూరె

గాషియహ్, లేక మొదటి రకాత్‌లో సూరె ఖాఫ్, రెండవ రకాతులో ఇఖ్‌తరబతిస్సాఅహ్ పఠిస్తాడు. పండుగల నమాజుకు ముందు గాని ఆ తర్వాతగాని ఎలాంటి సున్నత్, నఫిల్ నమాజులు చేయబడవు. (తిర్మిజి)

సూర్యగ్రహణం: సూర్యునికి లేక చంద్రునికి గ్రహణం పడ్తున్నప్పుడు సామూహికంగా రెండు రకాతుల నమాజు చేయాలి.

చంద్రగ్రహణం: సూర్యలేక చంద్రగ్రహణపు నమాజులో రెండు రకాతులుంటాయి. గ్రహణపు సమయాన్ని బట్టి ప్రతి రకాత్‌లోనూ ఒకటి లేక రెండు మూడు రుకూలు చేయవచ్చు. (ముస్లిం). సూర్యచంద్ర గ్రహణ నమాజుల్లో ఖుర్ఆన్ బిగ్గరగా పఠించాలి. (తిర్మిజీ, అల్‌బాని-463) గ్రహణ నమాజు తర్వాత ఖుత్బా పఠించటం మస్నూన్. (బుఖారి)

ఇస్రాఖ్ నమాజు: ఫజ్ర్ నమాజ్ చేసిన తర్వాత అదే స్థలంలో సూర్యోదయం వరకు అల్లాహ్‌ను ధ్యానిస్తూ కూర్చొని ఆ తర్వాత రెండు రకాతుల నమాజ్ చేసుకున్న వాడికి ఒక హజ్, ఒక ఉమ్రా చేసినంత పుణ్యం లభిస్తుంది. (తిర్మిజీ-480)

చాష్త్ నమాజు: చాష్త్ నమాజ్ నాలుగు రకాతులు చేయటం ఉత్తమం. ఎక్కువంటే పన్నెండు రకాతుల వరకు చేయవచ్చు. నాలుగు రకాతుల చాష్త్ నమాజు చేసేవాని యొక్క ఆ రోజు పనులన్నింటిని అల్లాహ్ తన మీద వేసుకుంటాడు. (తిర్మిజి-390)

గమనిక: పై నఫిల్ నమాజులను సూర్యోదయం జరిగిన పదిహేను ఇరవై నిమిషాల తర్వాత చేస్తే అవి ఇష్రాఖ్ నమాజు అనబడతాయి. దాదాపు గంట తర్వాత చేస్తే "చాష్త్ నమాజు" అనబడతాయి. రెండున్నర గంటల తర్వాత చేస్తే "అవ్వాబీన్ నమాజు" అనబడతాయి. ఎవరికి ఎలా వీలు కలిగితే అలా చేసుకోవచ్చు.

నమాజె అవ్వాబీన్: ఒంటె పిల్ల యొక్క కాళ్ళు కాలినప్పుడు అవ్వాబీన్ నమాజు వేళ అవుతుంది. (ముస్లిం)

జనాజా నమాజు గురించి...

1) జనాజా నమాజు నాలుగు తక్బీర్లతో చేయబడుతుంది. అందులో రుకూ సజ్దాలు ఉండవు. కేవలం ఖియామ్ మాత్రమే ఉంటుంది.

2) జనాజా నమాజులో సిర్రి లేక జహ్రి రెండు విధాల ఖుర్ఆన్ పఠనమూ జరగవచ్చు. (బుఖారి, అబూ దావూద్, నసాయి, తిర్మిజీ)

3) చనిపోయినది పురుషుడు అయితే ఇమాము అతని తల దగ్గర నించోవాలి. స్త్రీ అయితే మధ్యలో నించోవాలి. (అహ్మద్, ఇబ్నెమాజా, తిర్మిజీ, అబూదావూద్)

4) జనాజా నమాజు తక్బీర్లన్నింటిలోనూ చేతులు పైకెత్తుతూ ఉండాలి. (బుఖారి)

5) జనాజా నమాజు మస్జిద్‌లో చేయవచ్చు. (ముస్లిం)

6) జనాజా నమాజును ఒకే ఒక సలాంతో కూడా ముగించవచ్చు. (దారెఖుత్ని, హాకిమ్, బైహఖీ)

7) పరోక్ష జనాజా నమాజు చేయవచ్చు. (బుఖారి, ముస్లిం)

విధానం: జనాజా నమాజ్ చేసేటప్పుడు మృతుని తల ఉత్తరం వైపు, కాళ్ళు దక్షిణం వైపు ఉండాలి. తర్వాత వుజూతో ఉండి పంక్తులు ఏర్పాటు చేసుకోవాలి. (ఇమాము మగ మృతుని తలకు ఎదురుగా, ఆడ మృతుని మధ్యలో నించోవాలి) మనసులో జనాజా నమాజు చేస్తున్నానని సంకల్పించుకొని చేతులు రెండూ భుజాల వరకు లేక చెవుల వరకు పైకెత్తి మొదటి తక్బీరు చెప్పి చేతులు రొమ్ము మీద కట్టుకోవాలి. (ఇబ్నెఖుజైమా). సూరె ఫాతిహాతోపాటు మరే సూరా ఏదయినా చదువుకోవాలి (బుఖారి). రెండో తక్బీర్ తర్వాత దైవప్రవక్త (సల్లం) కొరకు దరూద్ పఠించాలి. మూడో తక్బీర్ తర్వాత మృతుని కొరకు చిత్తశుద్ధితో ప్రార్థించాలి.

﴿اَللّٰهُمَّ اغْفِرْ لِحَيِّنَا وَمَيِّتِنَا وَشَاهِدِنَا وَغَائِبِنَا وَصَغِيْرِنَا وَكَبِيْرِنَا وَذَكَرِنَا وَاُنْثَانَا اَللّٰهُمَّ مَنْ اَحْيَيْتَهٗ مِنَّا فَاَحْيِهٖ عَلَى الْاِسْلَامِ وَمَنْ تَوَفَّيْتَهٗ مِنَّا فَتَوَفَّهٗ عَلَى الْاِيْمَانِ اَللّٰهُمَّ لَا تَحْرِمْنَا اَجْرَهٗ وَلَا تُضِلَّنَا بَعْدَهٗ﴾ (ابو داؤد،احمد،ترمذی)

"అల్లాహుమ్మగ్ ఫిర్లి హయ్యినా వమయ్యితినా వషాహిదినా వ గాయిబినా వ సగీరినా వ కబీరినా వజకరినా వ

ఉన్‌సానా. అల్లాహుమ్మ మన్ అహ్‌యైతహూ మిన్నా ఫఅహ్‌యిహీ అలల్ ఇస్లామ్ వమన్ తవఫ్‌ఫైతహూ మిన్నా ఫతవఫ్ఫహూ అలల్ ఈమాన్. అల్లాహుమ్మ లా తహ్‌రిమ్‌నా అజ్రహూ వలా తుజిల్లనా బాదహూ."

అల్లాహ్! మాలో బ్రతికి వున్న వారిని, చనిపోయిన వారిని, ఇక్కడున్న వారినీ, లేని వారినీ, పిన్నలనూ, పెద్దలనూ, అందరినీ క్షమించు. అల్లాహ్! మాలో ఎవరిని సజీవంగా ఉంచినా ఇస్లాం ధర్మంపై ఉంచు. ఎవరికి మరణాన్ని ప్రసాదించినా విశ్వాస స్థితిలోనే ప్రసాదించు. ఈ మరణించిన వ్యక్తి (విషయంలో సహనం వహించటం వల్ల లభించే) పుణ్యానికి మమ్మల్ని దూరం చెయ్యకు. ఇతని తరువాత మమ్మల్ని ఉప ద్రవాలకు గురి చెయ్యకు. (అహ్మద్, అబూదావూద్, తిర్మిజీ)

పై దుఆతో పాటు ఈ దుఆ కూడా కలిపి చదువుకోవచ్చు:

﴿ اَللّٰهُمَّ اغْفِرْ لَهُ وَارْحَمْهُ وَعَافِهِ وَاعْفُ عَنْهُ وَاَكْرِمْ نُزُلَهُ وَوَسِّعْ مَدْخَلَهُ وَاغْسِلْهُ بِالْمَاءِ وَالثَّلْجِ وَالْبَرَدِ وَنَقِّهِ مِنَ الْخَطَايَا كَمَا نَقَّيْتَ الثَّوْبَ الْاَبْيَضَ مِنَ الدَّنَسِ وَاَبْدِلْهُ دَاراً خَيْراً مِنْ دَارِهِ وَاَهْلاً خَيْراً مِنْ اَهْلِهِ وَزَوْجاً خَيْراً مِنْ زَوْجِهِ وَاَدْخِلْهُ الْجَنَّةَ وَاَعِذْهُ مِنْ عَذَابِ الْقَبْرِ وَمِنْ عَذَابِ النَّارِ ﴾

(مسلم)

అల్లాహుమ్మగ్ ఫిర్‌లహూ వర్‌హమ్‌హూ. వ ఆఫిహీ వాపు అన్‌హు, వ అక్రిమ్ నుజులహూ, వ వస్సి మద్‌ఖలహూ,

వగ్‌సిల్‌హు బిల్‌మాయి, వస్సల్‌జి వల్‌బర్‌ది, వ నఖ్ఖిహీ మినల్ ఖతాయా కమా నఖ్ఖయితస్సౌ బల్ అబ్‌యజ మినద్దనసి, వ అబ్‌దిల్‌హు దారన్ ఖైరన్ మిన్ దారిహీ, వ అహ్‌లన్ ఖైరన్ మిన్ అహ్‌లిహీ, వ జౌజన్ ఖైరన్ మిన్ జౌజిహీ, వ అద్‌ఖిల్‌హుల్ జన్నత వ అయిజ్‌హు మిన్ అజాబిల్ ఖబ్‌రి వ అజాబిన్నారి, వఫ్‌సహ్ లహూ ఫీ ఖబ్‌రిహీ వ నవ్విర్ లహూ ఫీహి. అల్లాహుమ్మ లా తహ్‌రిమ్‌నా అజ్‌రహూ వలా తుజిల్లనా బాదహూ.

అల్లాహ్! ఇతన్ని క్షమించు, ఇతని మీద దయజూపు. ఇతన్ని శిక్ష నుండి కాపాడు. ఇతన్ని మన్నించు. ఇతన్ని ఆదరించి మర్యాద చెయ్యి. ఇతని సమాధిని విశాలపరచు. ఇతన్ని నీళ్లతో, మంచుతో, వడగళ్ళతో కడిగి, తెల్లని వస్త్రాన్ని మురికిలేకుండా శుభ్రంచేసినట్లు పాపాల నుండి ఇతన్ని పరిశుభ్రంచెయ్యి. ఇతనికి ఇహలోకపు ఇల్లుకన్నా మంచి ఇల్లునీ, ఇహలోకపు పరివారం కన్నా ఉత్తమ పరివారాన్ని ఇహలోకపు ఇల్లాలికన్నా మంచి ఇల్లాలిని ఇవ్వు. ఇతన్ని స్వర్గలోకి ప్రవేశింపజెయ్యి. సమాధి శిక్ష నుంచి, అగ్ని శిక్ష నుంచి ఇతన్ని కాపాడు. ఇతని సమాధిని విశాలపరచు. అందులో వెలుగును నింపు. అల్లాహ్! ఇతని (విషయంలో సహనం వహించటం వల్ల లభించే) పుణ్యానికి మమ్మల్ని దూరం చేయకు. ఇతని తర్వాత మమ్మల్ని అపమార్గ నికి గురిచేయకు.

నాల్గో తక్బీర్ చెప్పి సలాం చేసి నమాజు ముగించాలి.
(ముసన్నఫ్ అబ్దురజ్జాఖ్)

పిల్లవాడి జనాజా నమాజులో ఈ దుఆ చేయటం మస్నూన్.


﴿اَللّٰهُمَّ اجْعَلْهُ لَنَا سَلَفًا وَفَرَطًا وَاَجْرًا وَذُخْرًا﴾ (بخاری)

"అల్లాహుమ్మజ్ అల్‌హు లనా సలఫన్ వ ఫరతన్ వ అజ్‌రన్ వ జుఖ్‌రా"

(అల్లాహ్! ఈ పిల్లవాణ్ణి మా కంటే ముందు పోయే వానిగా, మా పుణ్యఫలాలకు దోహదకారిగా చెయ్యి.)
(బుఖారీ)

وصلى الله وسلم وبارك على نبينا محمد وآله وصحبه أجمعين.

వ సల్లల్లాహు వ సల్లమ వ బరక అలా నబియ్యినా ముహమ్మదిన్ వ ఆలిహీ వ సహ్‌బిహీ అజ్‌మయీన్.


THE BOOK OF FOLLOWING THE PROPHET'S PATH
THE BOOK OF
THE BOOK OF ZAKAT
HADITH PUBLICATIONS, HYDERABAD